# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 211 బుధవారం 7 ఫిబ్రవరి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri



# కారుకు బ్రేకులు!

- బీఆర్ఎస్ పార్టీకి వరుస షాకులు
- బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు
- ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్ననేతలు
- మాజీ డిప్యూటీ సీఎం తాడికొండ రాజయ్య పార్టీకి రాజీనామా
- తాజాగా పెద్దపెల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ గులాబీ పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో కాంగ్రెస్ వైపు చూస్తున్న నేతలు



బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ హైకమాండ్ రెడీ అవుతుంటే... నేతలు మాత్రం ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. మాజీ డిప్యూటీ సీఎం తాడికొండ రాజయ్య పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా పెద్దపెల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ అనుహ్యంగా గులాబీ పార్టీకి గుడ్ చెప్పారు. పెద్దపల్లి ఎంపీ టికెట్ మరోసారి ఇచ్చేందుకు గులాబీ బాస్ నిరాకరించడంతో వెంకటేష్ నేత పార్టీ వీడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి... ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఇంటికి వెళ్లారు. కేసీ వేణుగోపాల్ సమక్షంలో నేతకాని వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి ఎంపీ వెంకటేష్ తో పాటు మరో బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయాలు మారిపోతున్నాయి. మొన్నటి దాకా అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నేతలు... పార్టీని వీడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో... .నేతలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు.


-3లో



## అప్పులు తీసుకోవాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తోంది

- హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ఎక్కడి నుంచి నిధులు తెస్తుందన్న కిషన్ రెడ్డి
- రేషన్ కార్డులు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని విమర్శ
- పొదుపు సంఘాలకు కేంద్రం నిధులు ఇస్తోందన్న కిషన్ రెడ్డి
- ఆరు గ్యారంటీలు ప్రజల పాలిట గారడీగా మారాయి

వాస్తవ నేస్తం, హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీపాలన తీరుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు ప్రజల పాలిట గారడీలుగా మారాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఫించన్లు, ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంత వరకు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక వనరులు ఎట్లా సమకూ ర్చుకుంటుందో స్పష్టత లేదని ఆరోపించారు. అప్పులు తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయ త్నిస్తున్నదని పేర్కొన్నారు. పొదుపు సంఘాల మహిళల సమా వేశంలో అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చరన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీలతో గారడీ చేసిందని కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు -మిగతా3లో

# రేషన్ ఉంటనే.. గ్యారంటీ

- 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500కు గ్యాస్ సిలిండర్ అమలుపై సర్కార్ కసరత్తు
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే రెండు గ్యారంటీల అమలు ప్రక్రియ షురూ
- ఇప్పటికే సంబంధిత సన్నాహాలు మొదలెట్టిన విద్యుత్, పౌరసరఫరాల శాఖలు
- నేటి నుంచే వినియోగదారుల నుంచి అర్హత వివరాల సేకరణ.. రేషన్‌కార్డు లేకపోతే నో

వాస్తవ నేస్తం, హైదరాబాద్

ఆరు గ్యారంటీలలో భాగంగా ఈ నెలలోనే అమలు చేయాలని భావిస్తున్న మరో రెండు గ్యారంటీలపై కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. 8వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాల్లోనే రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ (గృహజ్యోతి) హామీల అమలు ప్రక్రియ ప్రారంభించాలని మంత్రివర్గం నిర్ణయించిన సంగతి తెలిసిందే. కాగా ఈ రెండు హామీలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికకు రేషన్‌కార్డు (ఆహార భద్రతా కార్డు)నే ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వం ప్రాథమికంగా నిర్ణయించింది. ఇందుకోసం సంబంధిత అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన సన్నాహాలు కూడా ప్రారంభించింది. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌కు సంబంధించి విద్యుత్ శాఖ, రూ 500కు గ్యాస్ సిలిండర్ పంపిణీ చేసే ప్రక్రియపై పౌరసరఫరాల శాఖ విధి విధానాలు రూపొందిస్తున్నాయి. ఇప్పటికే ప్రజాపాలనలో భాగంగా ప్రజల నుంచి దరఖాస్తులు అందినప్పటికీ, నేరుగా వినియోగదారుల నుంచి అర్హతకు సంబంధించిన పత్రాలు తీసుకోవాలని ఆయా శాఖలు -మిగతా3లో



## అవగాహన లేక.. కూలిపోయే ప్రాజెక్టు కట్టారు

- 'కేసీఆర్‌కు నీళ్ల గురించి తెలియకే.. కూలిపోయే కాళేశ్వరం కట్టారు'
- కాంగ్రెస్ పార్టీకి నీళ్ల పూర్తి అవగాహన ఉంది కాబట్టే కాంగ్రెస్ హయాంలో శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను నిర్మించాం

వాస్తవ నేస్తం, హైదరాబాద్



కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టులు వెళ్తే తెలంగాణకు తీవ్రం అన్యాయం జరుగుతుం దని.. కాంగ్రెస్‌కు ప్రాజెక్టులు, నీళ్ల గురించి అవగాహన లేదని మాజీ సీఎం కేసీఆర్ చేసీన వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. అసులు కేసీఆర్‌కు నీళ్ల గురించి ఏం అవగాహన లేదని అన్నారు. కేసీఆర్‌కు నీళ్ల గురించి ఏం తెలియదు కాబట్టే కూలిపోయే -మిగతా3లో

# కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదు

- సీఎం రేవంత్‌రెడ్డిపై కేసీఆర్ హాట్ కామెంట్స్
- కేఆర్ఎంబీ అంశంపై బీఆర్ఎస్ నేతలతో చర్చ
- కాంగ్రెస్‌కు తెలివి లేదని.. ప్రాజెక్టులపై అవగాహన లేదని వ్యాఖ్య
- ప్రాజెక్టులు కేంద్రం పరిధిలోకి వెళ్తే తెలంగాణకే నష్టమన్న మాజీ సీఎం
- బోర్డు పరిధిలోకి ప్రాజెక్టులు తీసుకోవడం పైనే ఇక బీఆర్ఎస్ పోరాటమని స్పష్టీకరణ



వాస్తవ నేస్తం, హైదరాబాద్

బీఆర్ఎస్‌కు పోరాటం కొత్త కాదని.. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే అంతిమంగా మనకు ముఖ్యమని బీఆర్ఎస్ నేతలతో ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. కేఆర్ఎంబీ అంశంపై మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన పార్టీ నేతలతో భేటీ జరిపారు. ఆ సమయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై హాట్ కామెంట్లే చేశారాయన. "నన్ను, నా పార్టీని -మిగతా3లో

# పాక్ ఎన్నికలకు 54 వేల చెట్ల నరికివేత!

**ఇస్లామాబాద్:** ఇదేందిది... ఎన్నికలకోసం చెట్లు నరకడం ఏమిటా అనుకుంటున్నారా? అవును ఇది ఇది నిజం.. పాక్ ఎన్నికల నిర్వహణకు 56 వేల చెట్లు నరికి వేయాల్సి వచ్చింది. పాక్‌లో ఫిబ్రవరి 8న జరిగే ఎన్నికల కోసం మొత్తంగా 26 కోట్ల బ్యాలెట్ పేపర్లు ముద్రించారు. ఇందుకోసం 2,179 టన్నుల కాగితం అవసరమయ్యింది. కాగితాన్ని చెట్ల నుంచే తయారు చేస్తారనే విషయం మనకు తెలిసిందే. ఒక అంచనా ప్రకారం ఒక చెట్టు నుండి దాదాపు 16 రీమ్‌ల కాగితాన్ని తయారు చేయవచ్చు. అటువంటి స్థితిలో ఒక టన్ను కాగితం తయారు చేయడానికి 25 చెట్లు అవసరం. దాని ప్రకారం మనం లెక్కలు వేస్తే ఎన్నికల కోసం పాకిస్తాన్‌లో దాదాపు 54 వేల చెట్లను నరికివేశారు. 2018 ఎన్నికల్లో 22 కోట్ల బ్యాలెట్ పేపర్లు ముద్రించారు. ఇందుకోసం 800 టన్నుల ప్రత్యేక సెక్యూరిటీ పేపర్‌ను ఉపయోగించారు. నియోజక వర్గాల్లో అభ్యర్థుల సంఖ్య పెరిగిన కారణంగానే బ్యాలెట్ పేపర్ల సంఖ్య పెరిగిందని పాకిస్తాన్ ఎన్నికల సంఘం పేర్కొంది. 2018 కంటే ఈసారి అభ్యర్థుల సంఖ్య ఒకటిన్నర రెట్లు పెరిగింది. ఎన్నికల సంఘం పేపర్ల ముద్రణను సకాలంలో పూర్తి చేసింది. సోమవారం నాటికి బ్యాలెట్ పత్రాల పంపిణీ పూర్తి కానుంది. ఫిబ్రవరి 8న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల సంఘం ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాక్ టెస్ట్



నిర్వహించింది. ఈ మాక్ టెస్ట్ లో 859 నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ చాలా కాలంగా ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మాజీ అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్ అవినీతి కేసుల్లో జైలు శిక్ష అనుభవిస్తున్నాడు. మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన నవాజ్ షరీఫ్‌ను బలమైన అభ్యర్థిగా భావిస్తున్నారు. నవాజ్ మరోమారు ప్రధాని కాబోతున్నారని ఆయన పార్టీ పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) చెబుతోంది.

### 'మంత్రిగా పనికి రావు'.. డీఎంకే ఎంపీ అనుచిత వ్యాఖ్యలు..

# క్షమాపణ చెప్పాలని డిమాండ్

న్యూఢిల్లీ: లోక్‌సభలో డీఎంకే ఎంపీ టీఆర్ బాలు కేంద్రమంత్రిపై చేసిన వ్యాఖ్యలు గందరగోళం రేపాయి. లోక్‌సభ క్వశన్ అవర్ సమయంలో కేంద్ర మంత్రి ఎల్ మురుగన్‌పై ఎంపీ టీఆర్ బాలు అనుచిత వ్యాఖ్యలు చేశారు. డిసెంబర్‌లో ప్రకృతి విపత్తుల వల్ల భారీ వర్షాలు, వరదలతో దక్షిణ చెన్నై అతలాకుతలం అయిందని.. నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్రం ఎటువంటి బృందాన్ని పంపిందని డీఎంకే పార్టీ ఎంపీలు ఏ రాజా, ఏ గణేశ్‌మూర్తి ప్రశ్నించారు. ఇదే సమయంలో తమిళనాడుకు చెందిన కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ జోక్యం చేసుకునే ప్రయత్నం చేయగా.. డీఎంకే ఎంపీ టీఆర్ బాలు అనుచిత వ్యాఖ్యలు చేశారు. 'మీరు ఎందుకు ఈ విషయంతో జోక్యం చేసుకుంటున్నారు. మీరు దయచేసిన కూర్చోండి. అసలు మీకు ఏం కావాలి?. మీరు పార్లమెంట్ సభ్యులుగా అర్హులు కారు. మీరు కేంద్ర మంత్రిగా పనికిరారు' అని డీఎంకే ఎంపీ విమర్శలు చేశారు. దీంతో వెంటనే స్పందించిన కేంద్ర మంతి ప్రహ్లాద్ జోషి, అర్జున్ రామ్ మేఘవాల్ ఎంపీ టీఆర్ బాలు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఇలాంటి తీవ్రమైన వ్యాఖ్యలు దళితులను అవమానించటం కిందకు వస్తాయని ఆరోపించారు. 'డీఎంకే ఎంపీ టీఆర్ బాలు ఒక ప్రశ్న అడిగారు. దానికి కేంద్ర మంతి ఎల్ మురుగన్ స్పందిస్తూ.. అప్రస్తుత ప్రశ్న అని తెలిపే క్రమంలో టీఆర్ బాలును.. మురుగన్‌ను కేంద్ర మంత్రిగా పనికిరావు అని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యాఖ్యలు దళిత



వర్గాన్ని అవమానించటం కిందకు వస్తాయి. ఎంపీ టీఆర్ బాలు.. మంత్రి మురుగన్‌కు క్షమాపణ చెప్పాలి' అని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ డిమాండ్ చేశారు. ఎంపీ టీఆర్ బాలు వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఎల్ మురుగన్ స్పందించారు.' డీఎంకే పార్టీ వెనకబడిన కులాల నుంచి ఓ వ్యక్తి మంత్రిగా ఎదగటాన్ని సహించలేకపోతుంది. అందుకే నాపై అనుచిత వ్యాఖ్యలు చేయించి.. నా కులాన్ని అవమానపరిచింది' అని మండిపడ్డారు. కేంద్రమంత్రిపై డీఎంకే ఎంపీ టీఆర్ బాలు చేసిన వ్యాఖ్యలను తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై తీవ్రంగా ఖండించారు. బాలు ఇలాంటి దళిత వర్గాలపై అనుచిత వ్యాఖ్యలు ఇదే మొదటిసారి కాదని మండిపడ్డారు.

# వారు వేసే బిస్కెట్ తినకుండా రాజీనామా చేశా

**న్యూఢిల్లీ:** అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై మరోసారి విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర' ప్రస్తుతం జార్ఖండ్‌లో కొనసాగుతోంది. అక్కడ చోటుచేసుకున్న ఓ సంఘటనపై హిమంత ఎద్దేవా చేశారు. రాహుల్ చేట్టిన యాత్రలో భాగంగా ఒక కాంగ్రెస్ కార్యకర్త తన పెంపుడు కుక్కను తీసుకువచ్చారు. ర్యాలీ చేస్తున్న వాహనంపైకి తీసుకెవెళ్లగా.. రాహుల్ గాంధీ దానికి బిస్కెట్ తినిపించడానికి ప్రయత్నించారు. అయితే ఆ పెంపుడు కుక్క రాహుల్ గాంధీ పెట్టిన బిస్కెట్ తినకుండా తిరస్కరించింది. దీంతో ఆయన కుక్క తినకుండా తిరస్కరించిన బిస్కెట్‌ను కాంగ్రెస్ కార్యకర్తకు అందించి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియో చూసిన నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. 'గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను ఆ పార్టీ



అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుక్కలతో పోల్చుతారు. ఇప్పుడేమే కుక్క తినకుండా నిరాకరించిన బిస్కెట్‌ను రాహుల్ గాంధీ కార్యకర్తలు ఇచ్చారు. వాళ్లు కాంగ్రెస్ కార్యకర్తలు, మద్దతుదారులు, ఓటర్లకు ఇచ్చే గౌరవం ఇదా? అని ఓ నెటిజన్ కామెంట్ చేశారు. దీనిపై అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్వ స్పందించారు. 'రాహుల్ గాంధీ మాత్రమే కాదు. ఆ కుటుంబం.. వాళ్లు వేసే బిస్కెట్‌ను నేను తినేలా చేయలేకపోయారు. నేను గర్వించదగిన అస్సామీని, భారతీయుడిని. నేను ఆ బిస్కెట్ తినడానికి నిరాకరించాను. అందుకే కాంగ్రెస్‌కు రాజీనామా చేశాను' అని 'ఎక్స్' ట్విటర్ వేదికగా తెలిపారు. ఇక.. తాను కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు రాహుల్ గాంధీని కవలడానికి వారి నివాసానికి వెళ్లితే.. రాహుల్ తన పెంపుడు కుక్క బిస్కెట్లు తినే ప్లేట్‌లోనే కాంగ్రెస్ నేతలకు బిస్కెట్లు ఇచ్చేవారని ఆరోపణలు చేశారు. మరోవైపు.. రాహుల్ గాంధీ కుక్క తినకుండా తిరస్కరించిన బిస్కెట్‌ను కుక్క యజమాని అయిన కాంగ్రెస్ కార్యకర్తకు ఇస్తే దాన్ని ఆ యజమాని కుక్కకు తినిపించినట్లు మరికొందరు నెటిజన్లు కామెంట్లు చేయటం గమనార్హం.

# రిజర్వ్‌డ్ కేటగిరీల ఉప వర్గీకరణ చెల్లుబాటుపై విచారణ

రిజర్వ్‌డ్ కేటగిరీల మధ్య ఉప వర్గీకరణ చెల్లుబాటుకు సంబంధించిన పిటిషన్లను నేడు భారత ప్రధాన న్యాయమూర్తి డీ వై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం సుప్రీం కోర్టులో విచారించనుంది. బెంచ్‌లో న్యాయమూర్తులుగా బిఆర్ గవాయ్, విక్రమ్ నాథ్, పంకజ్ మిథాల్, మనోజ్ మిశ్రా, సతీష్ చంద్ర శర్మ, సందీప్ మెహతా ఉన్నారు. తమిళనాడుకు చెందిన అరుంధతియార్ కమ్యూనిటీ తరపు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు, న్యాయవాది జి బాలాజీ సహా దేశవ్యాప్తంగా పలు రిజర్వ్‌డ్ కమ్యూనిటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదులు ఈ కేసుకు హాజరవుతున్నారు.

ఈ ఉప వర్గీకరణ కేసు 2020 నాటిది. జస్టిస్ (రిటైర్డ్) అరుణ్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్ గతంలో బలహీనమైన వారికి ప్రాధాన్యత ఇవ్వడానికి కేంద్ర జాబితాలోని షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగలను రాష్ట్రాలు వారీగా ఉప వర్గీకరించవచ్చని పేర్కొంది. అయితే ఈ బెంచ్ తీసుకున్న అభిప్రాయం 2004లో ఈవీ ఛిన్నయ్య కేసులో ఇచ్చిన తీర్పుకు విరుద్ధంగా ఉంది. తీర్పు ప్రకారం రాష్ట్రాలు ఏకపక్షంగా షెడ్యూల్డ్ కులాల సభ్యుల తరగతిలో ఒక తరగతిని చేర్చడానికి అనుమతించడం అనేది రాష్ట్రపతి



పరిధిలో ఉంటుంది. ఈ కేసులో కోఆర్డినేట్ బెంచ్‌ల విరుద్ధమైన అభిప్రాయాలను ఈ ఏడుగురు న్యాయమూర్తుల బెంచ్‌కు పంపారు. ఈ నేపథ్యంలో విచారణ అనంతరం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వర్గాలలో ఉప-వర్గీకరణను ప్రవేశపెట్టడానికి రాష్ట్ర శాసనసభలు సమర్థవంతంగా ఉన్నాయో లేదో అనేది కోర్టు నిర్ణయించనుంది.

## వెనక్కు తగ్గని హౌతీలు..


సనా: యెమెన్‌లోని తమ స్థావరాలపై అమెరికా, బ్రిటన్ చేస్తున్న వైమానిక దాడులు, గస్తీలకు హౌతీ తిరుగుబాటుదారులు బెదరడం లేదు. తాజాగా ఎర్ర సముద్రంలో అమెరికా, బ్రిటన్‌కు చెందిన రెండు నౌకలపై విజయవంతంగా



దాడి చేసినట్లు హౌతీలు ప్రకటించారు. హౌతీ ప్రతినిధి యాహ్యా సారె మాట్లాడుతూ 'అమెరికా నౌక 'స్టార్ నాసియా'పై తొలి బ్రిటీష్ నౌక 'మార్నింగ్ టైడ్'పై దాడి చేశాం' అని వెల్లడించారు. బ్రిటన్ నౌకపై దాడిని ఆ దేశ సెక్యూరిటీ అండ్ ఇంటెలిజెన్స్ వింగ్ అంబ్రే ధృవీకరించింది. యెమెన్‌లో హౌతీ మిలిటెంట్ల ఆధీనంలోని హుదేడా పోర్టు నుంచి జరిపిన క్షిపణి దాడిలో మార్నింగ్ టైడ్ నౌక స్వల్పంగా దెబ్బతిన్నట్లు పేర్కొంది. అయితే నౌకలో సిబ్బంది ఎవరూ గాయపడలేదని వెల్లడించింది. బార్బడోస్ జెండాతో వస్తున్న ఈ నౌక బాబ్ ఎల్ మండెప్ జలసంధి దాటగానే స్పీడ్ పెంచినప్పటికీ హౌతీల దాడికి చిక్కిందని బ్రిటన్ తెలిపింది. నౌకపై యాంటీ షిప్ మిసైల్‌తో దాడి జరిగినట్లు సమాచారం. ఈ నౌక బ్రిటన్‌లోని ఫురాడినో కంపెనీకి చెందినదిగా గుర్తించారు. తమ నౌక ప్రస్తుతం ప్రయాణం కొనసాగిస్తోందని కంపెనీ పేర్కొంది. కాగా, ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలపై దాడులు చేస్తున్న హౌతీల ఆగడాలకు చెక్ పెట్టేందుకు అమెరికా, బ్రిటన్ ఇటీవల మిలిటెంట్ల స్థావరాలపై దాడులు తీవ్రం చేసిన విషయం తెలిసిందే. యెమెన్‌లోని హౌతీ మిలిటెంట్ల స్థావరాలపై అమెరికా, బ్రిటన్ సేనలు గత వారం బాంబులతో విరుచుకుపడ్డాయి. మిలిటెంట్లకు చెందిన పలు స్థావరాల్లో నౌకలపై దాడికి సిద్ధంగా ఉన్న క్షిపణులు ఈ దాడుల్లో ధ్వంసమయ్యాయి.

## బిల్ గేట్స్‌ను వెనక్కు నెట్టిన జుకర్‌బర్గ్

ప్రపంచ కుబేరుల జాబితాలోని మొదటి స్థానంలో మార్పుల ఏర్పడ్డ తరువాత.. మెటా సీఈవో 'మార్క్ జుకర్‌బర్గ్' కూడా ఓ అడుగు ముందుకు వేసి బిల్ గేట్స్‌ను వెనక్కు నెట్టారు. దీంతో జుకర్‌బర్గ్ ప్రపంచంలోని నాల్గవ అత్యంత సంపన్న వ్యక్తిగా నిలిచారు. మెటా స్టాక్ ధరలు 22



శాతం పెరగడం వల్ల జుకర్‌బర్గ్ సంపద 28 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతో ఈయన నికర విలువ.. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం 170 బిలియన్ డాలర్లకు చేరింది. ఇదే సమయంలో బిల్ గేట్స్ నికర విలువ 145 బిలియన్ డాలర్ల వద్దకు చేరింది. దీన్ని బట్టి చూస్తే బిల్ గేట్స్ విలువ కంటే జుకర్‌బర్గ్ విలువ 25 బిలియన్ డాలర్లు పెరిగింది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ ఇండెక్స్ ప్రకారం ఇప్పుడు జుకర్‌బర్గ్ కంటే ముందున్న ధనవంతులు బెర్నార్డ్ ఆర్నాల్ట్, జెఫ్ బెజోస్, ఇలాన్ మస్క్ మాత్రమే ఉన్నారు. మెటా తన మొట్టమొదటి డివిడెండ్‌ను మార్చిలో పంపిణీ చేసినప్పుడు జుకర్‌బర్గ్ సుమారుగా 174 మిలియన్ డాలర్ల నగదును పొందవచ్చని భావిస్తున్నారు. జుకర్‌బర్గ్ దాదాపు 350 మిలియన్ క్లాస్ %ూ, దీ% షేర్లకు యజమానిగా కంపెనీలో వాటాలను కలిగి ఉన్నారు. అయితే మెటా తన 50-సెంట్స్ త్రైమాసిక డివిడెండ్ కొనసాగిస్తే.. జుకర్‌బర్గ్ వార్షిక ఆదాయాలు 690 మిలియన్ డాలర్లకు మించిపోతుందని తెలుస్తోంది. ఇదే జరిగితే ధనవంతుల జాబితాలో నాలుగవ స్థానంలో ఉన్న మెటా సీఈఓ మరింత ముందుకు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి.

## విమానం చక్రాల కింద నలిగి వ్యక్తి మృతి..

## హాంకాంగ్ ఎయిర్‌పోర్ట్‌లో విషాద ఘటన

**'టో ట్రక్' జారి పడిన వ్యక్తి.. ట్రక్ లాక్కొస్తున్న విమానం తొక్కించడంతో మృతి**

**మంగళవారం తెల్లవారుజామున జరిగిన విషాద ఘటన**

**దర్యాప్తు చేపడుతున్నామని వెల్లడించిన హాంకాంగ్ ఎయిర్‌పోర్ట్ అధికారులు**

హాంకాంగ్ ఎయిర్‌పోర్ట్‌లో విషాదకర ఘటన జరిగింది. దురదృష్టవశాత్తూ విమానం చక్రాల కింద నలిగి ఓ గ్రౌండ్ వర్కర్ చనిపోయాడు. ఈ షాకింగ్ ఘటన మంగళవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. విమానాలను లాగడానికి ఉపయోగించే యంత్రం 'టో ట్రక్' సాయంతో



ఓ విమానాన్ని లాక్కెళ్లుతుండగా గ్రౌండ్ వర్కర్ ట్రక్ నుంచి కిందపడ్డాడు. దీంతో వెనుకనే లాక్కొస్తున్న విమానం అతడి మీదుగా వెళ్లింది. దీంతో చక్రాల కింద నలిగి తీవ్ర గాయాలతో అతడు మృతి చెందినట్టు ఎయిర్‌పోర్టు అధికారులు వివరించారు. మృతి చెందిన వ్యక్తి వయసు 34 సంవత్సరాలని, అతడు జోర్డాన్ పౌరుడని అధికారులు తెలిపారు. 'టో ట్రక్'లో ప్రయాణికుల సీటులో కూర్చొని ప్రయాణిస్తుండగా కింద పడిపోయాడని, ట్రక్ లాక్కొస్తున్న విమానం అతడి పైనుంచి వెళ్లిందని వివరించారు. తీవ్రమైన గాయాలతో పడి ఉన్న అతడిని ఎమర్జెన్సీ స్టాఫ్ గుర్తించారని, అతడు అక్కడికక్కడే చనిపోయినట్టుగా నిర్ధారించారని పేర్కొన్నారు. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగిందని, ఈ ఘటనలో ట్రక్‌ను ప్రమాదకరంగా నడిపిన డ్రైవర్ అరెస్టయ్యాడని అధికారులు తెలిపారు. కాగా మృతుడు గ్రౌండ్ సపోర్ట్, నిర్వహణ సంస్థ 'చైనా ఎయిర్‌క్రాఫ్ట్ సర్వీసెస్'లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడని హాంకాంగ్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ పేర్కొంది. ట్రక్‌లో ప్రయాణిస్తున్న సమయంలో సీటు బెల్ట్ ధరించలేదని అనుమానిస్తున్నామని చెప్పారు. ప్రమాదకరంగా డ్రైవింగ్ చేసిన డ్రైవర్‌ని అదుపులోకి తీసుకున్నామని, ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్టు వెల్లడించారు. కాగా ఈ ఘటనపై 'చైనా ఎయిర్‌క్రాఫ్ట్ సర్వీసెస్' కంపెనీ ఇప్పటివరకు స్పందించలేదని రిపోర్టులు పేర్కొంటున్నాయి.

## ఇండియా కూటమికి నితీశ్

## అంత్యక్రియలు చేశారు: కాంగ్రెస్ నేత

లక్నో: ఇండియా కూటమిపై ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంగ్రెస్ నేత ప్రమోద్ కృష్ణమ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి పుట్టగానే దానికి ఎన్నో వ్యాధులు సంక్రమించాయని, ఆ తర్వాత అది వెంటిలేటర్‌పైకి వెళ్లిందని ప్రమోద్ అన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న




ఇండియా కూటమికి ఇటీవలే జేడీయూ చీఫ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ పాట్నాలో అంత్యక్రియలు పూర్తి చేశారని చెప్పారు. ఇప్పుడిక ఇండియా కూటమి అనేది ఉనికిలో ఉందని తాను అనుకోవడం లేదని స్పష్టం చేశారు. కాగా, ప్రమోద్ ఇటీవలే రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రపైనా పదునైన విమర్శలు గుప్పించారు. దేశంలో అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంట్ ఎన్నికలకు సిద్ధపడుతుంటే ఒక్క కాంగ్రెస్ మాత్రం 2029 ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోందని వ్యంగ్యాస్త్రం సంధించారు. గత వారమే ఒక విషయమై ప్రమోద్ ప్రధాని నరేంద్రమోదీని కలిశారు. ఈ నేపథ్యంలో ఇండియా కూటమిపై ఆయన చేసిన వ్యాఖ్యలపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఆయన త్వరలో కాంగ్రెస్‌ను వీడి బీజేపీ తీర్థం పుచ్చుకుంటారన్న ప్రచారం జోరుగా జరుగుతోంది. ప్రమోద్ గత ఎంపీ ఎన్నికల్లో లక్నో నుంచి కాంగ్రెస్ టికెట్‌పై పోటీ చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదు..

-మొదటి పేజి తరువాయి

టచ్ చేయడం నీ వల్ల కాదు. నీ కన్నా హేమాహేమీలనే ఎదుర్కొన్న చరిత్ర మాకుంది" అంటూ ఆయన వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. "కృష్ణా బోర్డు పరిధిలోకి ప్రాజెక్టులు వెళ్తే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. డ్యాంకు సున్నం వేయాలన్నా కూడా బోర్డు అనుమతి తీసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలివి లేదు. సీఎం రేవంత్‌రెడ్డికి ప్రాజెక్టులపై అవగాహన లేదు. ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి అప్పగిస్తే జరిగే నష్టం కూడా వారికి తెలియదు. కేంద్రం పెత్తనం వస్తే మనం అడుక్కు తినాల్సి వస్తుంది. అందుకే మన ప్రభుత్వం ఉండగా ప్రాజెక్టుల అప్పగింతకు ఒప్పుకోలేదు. ఇప్పుడు ఆ అవగాహన లేకే అప్పగింతకు ఒప్పుకున్నారు.

.. బోర్డు పరిధిలోకి ప్రాజెక్టులు తీసుకోవడం పైనే ఇక మన పోరాటం. నల్గొండలో భారీ బహిరంగ సభతో ఉద్యమం ఉధృతం చేద్దాం" అని పిలుపు ఇచ్చారు. 13వ తేదీన నల్గొండ లో కృష్ణా జలాల పరిరక్షణ సభ నిర్వహించాలని ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ నేతలకు సూచించారు. "నల్లగొండ సభకు నల్లగొండతో పాటు మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాల నుంచి ప్రజలు తరలించాలి.

.. ఇప్పుడున్న పాలకులకు ప్రాజెక్ట్ లు, నీళ్ళ గురించి అవగాహన లేకపోవడంతో కేంద్రం గేమ్ స్టార్ట్ చేసింది. ప్రాజెక్టు కేంద్రం ఆధీనంలోకి వెళితే తెలంగాణ నష్టపోతుంది. ప్రజలకు ఈ విషయాన్ని వివరించి చెప్పాలి. కాంగ్రెస్ నేతలకు అవగాహన లేక ఏదేదో మాట్లాడుతున్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా నల్లగొండ లో సభ జరిగి తీరుతుంది అని కేసీఆర్ బీఆర్ఎస్ నేతలతో స్పష్టం చేశారు.

**సీఎం రేవంత్‌రెడ్డిపై హాట్ కామెంట్స్**

ఇక ఈ భేటీలో కేఆర్ఎంబీ వివాదంతో పాటు కాంగ్రెస్ ఆరోపణలపైనా చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి మాజీ సీఎం కేసీఆర్ హాట్ కామెంట్లు చేశారు. "కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చిన 10 ఏళ్లలో ఏనాడూ తెలంగాణ ప్రాజెక్టులు అప్పగించలేదు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ప్రాజెక్ట్ లు మాకు అప్పగించాలని లేదంటే మేమే నోటిఫై చేస్తామని నన్ను బెదిరించారు. కావాలంటే తెలంగాణలో రాష్ట్రపతి పాలన పెట్టుకో.. నా ప్రభుత్వాన్ని రద్దు చేస్తా.. తెలంగాణకు అన్యాయం చేస్తా అంటే అస్సలే ఊరుకోను. ప్రాజెక్టులు అప్పగించే ప్రసక్తే లేదని ఆనాడే చెప్పా.

.. నన్ను వ్యక్తిగతంగా, బీఆర్ఎస్ పార్టీని కొత్త సీఎం ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారు. నన్ను.. నా పార్టీని టచ్ చేయడం నీతో కాదు. నీ కంటే హేమా హేమీలనే ఎదుర్కొన్న చరిత్ర మాకున్నది. రాష్ట్రాన్ని పదేళ్లు పదిలంగా కాపాడుకున్నాం. దాన్ని పరాయి వాళ్ల పాలు చేస్తున్నారు. తెలంగాణ కోసం కెసిఆర్ ఏనాడూ వెనక్కి పోడు.. ఉడుత బెదిరింపులకు




భయపడను. ముందు ముందు ఏందో చూద్దాం...తెలంగాణ ప్రయోజనాల కోసం ఏం చేయాలో నాకు బాగా తెలుసు అని కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది.

**కాంగ్రెస్ సర్కారు మూర?పు వైఖరిని తిప్పికొట్టి..**

కృష్ణాలో హక్కులను కాపాడేందుకు పోరాడాల్సిందే : కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర?పు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావాల్సిన వాటాను, హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎంతదాకనైనా పోరాడాల్సిందేనని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రతినిధులతో సమీక్షలో కేసీఆర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో సాగునీరు, తాగునీటి హక్కుల కోసం పోరాడడమే కాకుండా 'మా నీళ్లు మాకే' అనే ప్రజా నినాదాన్ని.. స్వయంపాలన ప్రారంభమైన అనతికాలంలోనే నిజం చేసి చూయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

కేఆర్ఎంబీ పేరుతో కృష్ణా నదీ ప్రాజెక్టులపై తెలంగాణకున్న హక్కులను కైవసం చేసుకునేందుకు కేంద్రం వేసే ఎత్తుగడలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ కేంద్రం ఒత్తిళ్లను తట్టుకుంటూ పదేండ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేసి కాపాడిందన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యంతో సంతకాలు చేసి తీసుకున్న నిర్ణయంతో భవిష్యత్తులో ప్రాజెక్టుల కట్టలమీదికి కూడా పోలేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని ప్రజా మద్దతుతో తిప్పికొడుతామన్నారు. హైదరాబాద్ రంగారెడ్డి, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల ప్రజలకు సాగునీరు తాగునీరు అందక తిరిగి కరువుకోరల్లో చిక్కుకునే ప్రమాదం పొంచివున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రమాదకర మూర?పు వైఖరిని తిప్పికొట్టి కృష్ణా జలాలపై ప్రాజెక్టులపై తెలంగాణకు రావాల్సిన వాటాను హక్కులను నూటికి నూరుశాతం కాపాడేందుకు ఎంతదాకనైనా పోరాడాల్సిందేనన్నారు.

సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్ రావు, జీ జగదీశ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, పువ్వాడ, సత్యవతి రాథోడ్‌తో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జడ్పీ చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు పాల్గొన్నారు.

13న నల్గొండలో భారీ బహిరంగ సభ : కేసీఆర్ భారత రాష్ట్ర సమితికి పోరాటం కొత్త కాదని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. కృష్ణా జలాల పరిరక్షణకు బీఆర్ఎస్ అధినేత నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం, నల్గొండ జిల్లాల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. కృష్ణా జలాల అంశంపై పోరాటంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా పరిధిలోని ప్రాజెక్టులన్నీ కేఆర్ఎంబీకి అప్పగించగా.. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు సంకల్పించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ తెలంగాణ విషయంలో కాంగ్రెస్ చిత్తశుద్ధిని తీసుకుపోయేలా ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేశారు.

ఈ ఇందులో భాగంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడునేందుకు ఈనెల 13న నల్గొండలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రకటించారు. కృష్ణా నదీజలాలపై తెలంగాణ హక్కులను కాపాడుకోవడం కోసం ఎంతవరకైనా పోరాడుతామని స్పష్టం చేశారు. నాడు ఉద్యమం నడిపించి తెలంగాణను సాధించి తెలంగాణ హక్కులను కాపాడుకున్న స్ఫూర్తితోనే నేడు మరో ప్రజా ఉద్యమాన్ని నిర్మించి హక్కులు భంగం వాటిల్లకుండా చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలదన్నారు. తెలంగాణ ఉద్యమకారులదేనని కేసీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనాలోచిత వైఖరి కృష్ణా బేసిన్‌లోని దక్షిణ తెలంగాణ రైతాంగ సాగునీటి హక్కులపై గొడ్డలి పెట్టులా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీకి సాగర్ శ్రీశైలం సహా కృష్ణా నదిమీద ప్రాజెక్టులను అప్పజెప్పి కేంద్రం చేతికి మన జుట్టు అందించిందని.. కాంగ్రెస్ ప్రభుత్వ తెలంగాణ వ్యవసాయ రైతాంగ వ్యతిరేఖ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు. ప్రజాక్షేత్రంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రమాదకర ధోరణిని ఎండగడుతామని బీఆర్ఎస్ అధినేత ప్రకటించారు.

# కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**వరంగల్ :** రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన మేరకు 6 నెలల్లో కులగణన చేపట్టడానికి తక్షణమే ప్రక్రియ ప్రారంభించాలని స్పష్టం చేశారు. ఆగమాగం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలనుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. మంగళవారం వరంగల్ లో బీసీ హక్కుల సాధన కోసం భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ.. బిహార్‌లో కులగణన చేసినా కోర్టుల్లో ఇబ్బందులు ఎదురయ్యాయని, కర్నాటకలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తామని హామీ ఇచ్చి చేయలేదని గుర్తు చేశారు. ఈ పరిస్థితుల్లో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం దీనిపై స్పష్టమైన కార్యాచరణను ప్రకటించాలన్నారు. అధికారంలోకి వచ్చి రెండు నెలలు గడిచినా ముందడుగు వేయలేదని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కొత్తగా దాదాపు 24 వేల మంది బీసీలు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, జెడ్పీటీసీలు అవుతారని కాంగ్రెస్ పార్టీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.

**పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలి**

పరిపాలనలో బీసీ భాగస్వామ్యం ఉండాలంటే తక్షణమే జనగణన ప్రక్రియను ప్రారంభించాలని పున రుద్ఘాటించారు. ఈ 2024-25 బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.20 వేల కోట్లు



కేటాయించాలని అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ సబ్ ప్లాన్‌కి చట్టబద్ధత కల్పించాలని, ఎంబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని పేర్కొన్నారు. అంతేకాకుండా, అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, దీనిపై ఏప్రిల్ 11 లోపు ప్రభుత్వం సానుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం రిజర్వేషన్లు చేసుకునే అవకాశాన్ని ఇవ్వడం లేదని తప్పుబట్టారు. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. 2018 నుంచి ఇప్పటి వరకు 4365 మంది సివిల్స్ కు ఎంపికైతే అందులో కేవలం 1195 మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నారని పేర్కొన్నారు.

ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్లు ఉన్నా కూడా కేవలం 15.5 శాతం మందిని మాత్రమే ఎంపిక చేశారని చెప్పారు. ఎస్సీలు 5 శాతం, ఎస్టీలు కేవలం 3 శాతం మాత్రమే ఎంపికయ్యారని వివరించారు. కోల్పోతున్న రిజర్వేషన్లపై ఎవరూ మాట్లాడడం లేదని, కాబట్టి బీసీ మేధావులు ఈ అంశంపై గళమెత్తాలని

# కారుకు బ్రేకులు!

హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలకు పార్టీ హైకమాండ్ రెడీ అవుతుంటే... నేతలు మాత్రం ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. మాజీ డిప్యూటీ సీఎం తాడికొండ రాజయ్య పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా పెద్దపెల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ అనుహ్యంగా గులాబీ పార్టీకి గుడ్ చెప్పారు. పెద్దపల్లి ఎంపీ టికెట్ మరోసారి ఇచ్చేందుకు గులాబీ బాస్ నిరాకరించడంతో వెంకటేష్ నేత పార్టీ వీడినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి... ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఇంటికి వెళ్లారు. కేసీ వేణుగోపాల్ సమక్షంలో నేతకాని వెంకటేష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కండువా కప్పి ఎంపీ వెంకటేష్ తో పాటు మరో బీఆర్ఎస్ నేత మన్నె జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయాలు మారిపోతున్నాయి. మొన్నటి దాకా అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ నేతలు...పార్టీని వీడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలవడంతో....నేతలంతా కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ...గులాబీ పార్టీని వీడే నేతల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఎంపీ నేతకాని వెంకటేష్...2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. 2019లో పెద్దపల్లి స్థానం నుంచి బీఆర్ఎస్ తరపున ఎంపీగా గెలుపొందారు. పెద్దపల్లి సీటుపై పార్టీ నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతోనే నేతకాని వెంకటేశ్ బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. పెద్దపల్లి పార్లమెంట్ స్థానం నుంచి హస్తం పార్టీ తరపున బరిలోకి దిగే అవకాశం ఉంది. అయితే కాంగ్రెస్ హైకమాండ్...ప్రస్తుతానికి సీటుపై ఎలాంటి హామీ ఇవ్వలేదని తెలుస్తోంది. వారితో పాటు మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన పలువురు నేతలు హస్తం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.మాజీ డిప్యూటీ సీఎం, స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య...బీఆర్ఎస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు దక్కని నేతలతో పాటు ఎమ్మెల్యేలుగా గెలుపొందిన సభ్యులు సైతం హస్తం పార్టీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు... సీఎం రేవంత్ రెడ్డిని ఇప్పటికే కలిశారు. వీరంతా తమ నియోజకవర్గాల్లో సమస్యలను, పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లడానికే కలిశామని చెబుతున్నా....సీఎంను కలవడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. ఆ తర్వాత రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్యల గురించే అని చెబుతున్నా...బీఆర్ఎస్ ను వీడుతారంటూ ప్రచారం జరుగుతోంది. పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలకు టచ్ వెళ్లినట్లు తెలుస్తోంది.

## గ్రూప్ 1లో మరో 60 పోస్టుల పెంపు

-మొదటి పేజి తరువాయి

వ్యక్తం చేస్తూ పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. పరీక్షల నిర్వహణలోని లోపాల నేపథ్యంలో పరీక్షలను రద్దు చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ఇంకోవైపు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్.. సుప్రీం కోర్టును ఆశ్రయించింది. కోర్టులో ఇంత వరకు వాదనలు జరగలేదు.

## అవగాహన లేక.. కూలిపోయే ప్రాజెక్టు కట్టారు

-మొదటి పేజి తరువాయి



కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి నీళ్ల పూర్తి అవగాహన ఉంది కాబట్టే కాంగ్రెస్ హయాంలో శ్రీశైలం ప్రాజెక్టు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను నిర్మించామని తెలిపారు. నీళ్ల పేరుతో నిధులు దోచుకోవటమే కేసీఆర్ తెలుసని.. అలా చేయటం కాంగ్రెస్‌కు తెలియదని అన్నారు. ఇక.. టీఆర్ఎస్ నిర్వహించే నల్గొండ సభ కంటే ముందే కేసీఆర్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని భట్టి డిమాండ్ చేశారు.

## అప్పులు తీసుకోవాలని రేవంత్ ప్రభుత్వం యోచిస్తోంది

-మొదటి పేజి తరువాయి




కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ హామీలను నెరవేర్చడానికి కాంగ్రెస్ ఆర్థిక వనరులను ఎలా సమకూర్చుకుంటుందో స్పష్టత లేదని అన్నారు. అప్పులు తీసుకునే యోచనలో రేవంత్ ప్రభుత్వం ఉందని చెప్పారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు, రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. పొదుపు సంఘాల మహిళలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని తెలిపారు. వారి సమస్యలను పరిష్కరించే దిశగా బీజేపీ కృషి చేస్తుందని చెప్పారు. పొదుపు సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తోందని తెలిపారు.

## రేషన్ ఉంటనే.. గ్యారంటీ



-మొదటి పేజి తరువాయి

భావిస్తున్నాయి. దీనికి సంబంధించిన ప్రక్రియను మంగళవారం నుంచే ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.

**కోత తప్పదా?**

రాష్ట్రంలో 1.28 కోట్ల డొమెస్టిక్ (గృహ వినియోగ) గ్యాస్ కనెక్షన్లు ఉండగా, 1.23 కోట్ల గృహావసర విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీరిలో ప్రభుత్వ పథకాలకు అర్హులను ఎంపిక చేసేందుకు ప్రస్తుతం రేషన్‌కార్డునే ప్రామాణికంగా తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో ప్రస్తుతం జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎఫ్ఎస్ఏ) కింద జారీ అయిన ఆహార భద్రతా కార్డులు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఆహార భద్రతా కార్డులు కలిపి 90,14,263 రేషన్‌కార్డులు ఉన్నాయి.

ప్రభుత్వం వీరందరికీ రెండు గ్యారంటీలను అమలు చేయాల్సి వస్తే ఎలాంటి అభ్యంతరాలు, నిబంధనలు లేకుండా అమలు చేయాలి. కానీ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (బీపీఎల్) కుటుంబాలనే అర్హులుగా పరిగణించాలని భావిస్తే మాత్రం గణనీయంగా కోత తప్పదని ఓ అధికారి తెలిపారు. ఈ పరిస్థితుల్లో లబ్ధిదారుడి ఆర్థిక, సామాజిక స్థితి గతులను కూడా పరిగణనలోకి తీసుకొని రెండు గ్యారంటీలను అమలు చేసే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే వచ్చిన ప్రజాపాలన దరఖాస్తుల ద్వారా లబ్ధిదారుల ఆర్థిక స్థితిగతులను అంచనా వేసే కార్యక్రమం ఓవైపు సాగుతుండగా, విద్యుత్ శాఖ, పౌరసరఫరాల శాఖ తరఫున మరోసారి లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ సాగనున్నట్లు సమాచారం.

**బిల్లులు ఎవరు కడితే వారి పేరుపైనే..**

పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా పథకాన్ని అమలు చేసేందుకు మంగళవారం నుంచే విద్యుత్ శాఖ రంగంలోకి దిగనుంది. ఈనెల కరెంటు బిల్లు లెక్కలు తీసుకునేందుకు వచ్చే వ్యక్తి బిల్లు కోసం వచ్చినప్పుడే మీటర్ నంబర్ యాక్టివేట్ అవుతుంది. ఆ బిల్లుకు సంబంధించి ఉన్న ఇంటి యజమాని ఆధార్, రేషన్‌కార్డు (ఆహారభద్రతా కార్డు), ఫోన్ నంబర్లు, ఇతర వివరాలు ఎంట్రీ చేసే కార్యక్రమం కొనసాగనుంది. ఒకవేళ ఇంటి యజమాని కాకుండా అద్దెకు ఉన్న వ్యక్తులు కరెంటు బిల్లులు చెల్లిస్తున్నట్టయితే, ఆ కిరాయిదారు పేరు మీద మీటర్‌ను యాక్టివేట్ చేస్తారు. రేషన్‌కార్డు లేని వారి నుంచి వివరాలు తీసుకోరు. ఈ వివరాలతో పాటు ప్రజాపాలన కింద వచ్చిన దరఖాస్తుల్లోని వివరాలు కూడా పరిశీలించి ప్రభుత్వం అర్హులను ఎంపిక చేయనుంది. ఉచిత విద్యుత్ పథకానికి ఏటా రూ.4 వేల కోట్లు వెచ్చించాల్సి ఉంటుందని ప్రభుత్వం అంచనా వేసినట్లు తెలిసింది.

**ఏడాదికి ఆరు సిలిండర్లు!**

గ్యాస్ సిలిండర్ పథకానికి సంబంధించి.. సిలిండర్ బుక్ చేసినప్పుడు డెలివరీ కోసం వచ్చిన వ్యక్తి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. కేవైసీ తరహాలో లబ్ధిదారుల వివరాలను సేకరించడంతో పాటు గ్యాస్ సిలిండర్, ఆధార్, రేషన్‌కార్డు నంబర్లను తీసుకుంటారు. వీటితో పాటు ఆర్థిక స్థోమతను అంచనా వేయడానికి కుటుంబ వివరాలను కూడా తీసుకునే అవకాశం ఉందని సమాచారం. ఇలావుండగా ఒక కుటుంబానికి సంవత్సరానికి ఎన్ని సిలిండర్లు రూ.500 చొప్పున సరఫరా చేయాలనే అంశంపై స్పష్టత రావలసి ఉంది. అయితే ఒక పేద కుటుంబానికి ఏడాదికి 6 సిలిండర్లు ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలిసింది. సంవత్సరానికి 6 సిలిండర్లు రూ.500 చొప్పున ఇచ్చినా రేషన్‌కార్డుల లెక్క ప్రకారం ఏడాదికి రూ.3,245 కోట్లు సబ్సిడీ రూపంలో వెచ్చించాల్సి వస్తుందని అంచనా. అయితే దీనికి సంబంధించి ఇంకా విధి విధానాలు ఖరారు కాలేదు. అసెంబ్లీ సమావేశాల్లో పూర్తి వివరాలను ప్రభుత్వం వెల్లడించనుంది.

## సంపాదకీయం

# ఖగోళంలో మిస్టరీలపై పరిశోధన

అంతర్జాతీయ టెలిస్కోప్ ప్రాజెక్టు స్క్వయర్ కిలోమీటర్ అరే (ఎస్‌కేఏ)లో మన దేశం అధికారికంగా చేరనుంది. దీని నిర్మాణానికి రూ.1,250 కోట్లు కేటాయించాలని నిర్ణయించింది. నిజానికి చాలా ఏళ్లుగా దీనికి సహకారం అందిస్తున్నప్పటికీ తాజా నిర్ణయంతో పూర్తిస్థాయి సభ్య దేశంగా అవతరించనుంది. దీంతో శాస్త్రీయ ప్రయోజనాలను పెద్దఎత్తున వాడుకోవటానికి వీలవుతుంది. ఇంతకీ ఎస్‌కేఏ అంటే ఏంటి? దీని ప్రత్యేకతేంటి? తెలుసుకుందాం. స్క్వయర్ కిలోమీటర్ అరే ఒక్క టెలిస్కోప్ కాదు. ఇది వేలాది కిలోమీటర్ల దూరంలో విస్తరించి ఉన్న వందలాది చిన్న రేడియో యాంటెన్నాల సముదాయం. వీటి నుంచి అందే సంకేతాలను ఎస్‌కేఏ క్రోడీకరించి ఒక పెద్ద రేడియో టెలిస్కోప్ మాదిరిగా పనిచేస్తుంది. రెండు దశల్లో నిర్మాణం : అపర్చర్ సింథసిస్ ప్రక్రియ సాయంతో అత్యంత సున్నితమైన, యాంగ్యులర్ రెజల్యూషన్ చిత్రాలను సృష్టిస్తుంది. ఇది దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాలో రెండు వేర్వేరు రేడియో ఫ్రీక్వెన్సీల్లో పనులు నిర్వహిస్తుంది. దీని ప్రధాన కార్యాలయమైన 'స్క్వయర్ కిలోమీటర్ అరే అబ్జర్వేటరీ (ఎస్‌కేఏఓ)' బ్రిటన్‌లోని జోడ్రెల్ బ్యాంక్ అబ్జర్వేటరీలో కొలువై ఉంటుంది. ఎస్‌కేఏను రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలిదశ రెండేళ్ల క్రితం మొదలైంది. మరో ఐదేళ్లలో వినియోగానికి అందుబాటులోకి రావొచ్చని ఆశిస్తున్నారు. మన నక్షత్ర మండలం దక్షిణార్ధ గోళం నుంచి బాగా కనిపిస్తుంది. అందువల్ల స్క్వయర్ కిలోమీటర్ అరేను ఈ ప్రాంతంలోనే నిర్మిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద సహకార పరిశోధన ప్రాజెక్టుల్లో ఇదొకటి. దీని నిర్మాణం పూర్తయితే అత్యంత శక్తిమంతమైన టెలిస్కోప్ కాగలదు. 16 సభ్యదేశాలు : స్క్వయర్ కిలోమీటర్ అరే అబ్జర్వేటరీ 2019లో మొదలైంది. ఇందులో మనదేశంతో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, కెనడా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, బ్రిటన్, స్పెయిన్, పోర్చుగల్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, నెదర్లాండ్స్, స్వీడన్, ఇటలీ సభ్యులుగా ఉన్నాయి. దక్షిణాఫ్రికాలోని అరే 350 ఎంహెచ్‌జెడ్ నుంచి 15.4 జీహెచ్‌జెడ్ మధ్యలో ఉండే మాధ్యమిక ఫ్రీక్వెన్సీ సంకేతాలను స్కాన్ చేస్తుంది. ఆస్ట్రేలియాలోని టెలిస్కోప్ దిగువ ఫ్రీక్వెన్సీ (50–350 ఎంహెచ్‌జెడ్) శ్రేణిని పరిశీలిస్తుంది. డేటా కచ్చితత్వం కోసం ముమ్మందు ఆఫ్రికా దేశాల్లోనూ అదనపు డిష్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఎస్‌కేఏ ప్రాంతంలో నిర్మించే టెలిస్కోప్ సదుపాయాలను ప్రికర్సర్స్ అనీ, ఇప్పటికే మారుమూల ప్రాంతాల్లో ఉండి పరిశోధనలకు ఉపయోగపడుతున్నవాటిని పాత్‌ఫైండర్స్‌గా భావిస్తున్నారు. ఇండియా పాత్‌ఫైండర్ పరిశోధన భాగస్వామిగా పుణేలోని యాంట్ మెట్రివేవ్ రేడియో టెలిస్కోప్ పనిచేస్తోంది. దీన్ని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్‌కు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రోఫిజిక్స్ నిర్వహిస్తోంది. ఎస్‌కేఏ ఇండియా కన్సార్టియంలో దేశవ్యాప్తంగా 20కి పైగా కాలేజీలు, విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఇందులో బిట్స్ పిలానీ హైదరాబాద్ కూడా పాలు పంచుకుంటోంది. నక్షత్ర మండల పటాలు : ఎస్‌కేఏ సుదూర అంతరిక్షాన్ని వేగంగా వీక్షించటానికి వీలు కల్పిస్తుంది. పాలపుంతను మరింత స్పష్టంగా చూపిస్తుంది. విశ్వం అంచుల వరకూ కనిపించే నక్షత్ర మండలాలను స్పష్టమైన పటాలుగా రూపొందించటానికీ ఎస్‌కేఏ ఉపయోగపడుతుంది. ఇది వి శ్వం 'చీకటి యుగాల' మీద అధ్యయనానికీ తోడ్పడుతుంది. విశ్వం ఆవిర్భావానికి మూలమైన బిగ్‌బ్యాంగ్ అనంతరం తొలి 3.8 లక్షల సంవత్సరాల వరకూ కాంతి ప్రకాశించటానికి వీల్లేనంత వేడి నిండి ఉండేది. అణువులు అతి బలంగా ఢీకొనటంతో అవి పారదర్శక ప్రొటాన్లు, న్యూట్రాన్లు, ఎలక్ట్రాన్లుగా విడిపోయి పొగ మంచులాంటి కాంతిని వెదజల్లాయి. ఆ సమయంలో ఏం జరిగిందనేది పెద్దగా తెలియదు. దీన్ని అవగతం చేసుకోవటానికి స్క్వయర్ కిలోమీటర్ అరే ఉపయోగపడగలదు. అంటే ఇది అందించే సమాచారంతో నక్షత్ర మండలాల ఆవిర్భావ రోజులనూ దర్శించే అవకాశముందన్నమాట. విశ్వంలో కృష్ణ పదార్థం, కృష్ణ శక్తి (డార్క్ ఎనర్జీ) పాత్రను అర్థం చేసుకోవటాకీ ఇది తోడ్పడుతుంది. అలాగే క్రాడిల్ ఆఫ్ లైఫ్ అనే ప్రోగ్రామ్‌లో భాగంగా భూమికి ఆవల జీవాన్వేషణలోనూ సాయం చేయగలదు. నివాసయోగ్య ప్రాంతాల్లో నక్షత్రాల చుట్టూ తిరిగే గ్రహాలను గుర్తించి, అక్కడి వాతావరణంలో కర్బన రసాయన మిశ్రమాలను అధ్యయనం చేస్తుంది. ప్రపంచంలో అతిపెద్ద రేడియో టెలిస్కోప్ నిర్మాణం : 21వ శతాబ్దంలో అతిపెద్ద ప్రాజెక్టుల్లో ఒకదాని నిర్మాణం ప్రారంభమైంది. ది స్క్వేర్ కిలోమీటర్ అర్రే పేరిట అతిపెద్ద రేడియో టెలిస్కోప్ నిర్మాణం ఆస్ట్రేలియాలో మొదలుపెట్టారు. దీనిని 2028 నాటికి అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు. దీని నిర్మాణం దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాల్లో చేపట్టారు. ప్రధాన కార్యాలయం మాత్రం యూకే లో ఉంటుంది. ఖగోళంలో చాలా మిస్టరీలపై పరిశోధనలకు దీనిని వినియోగించనున్నారు. ఐన్‌స్టీన్ సిద్ధాంతాలపై కూడా పరిశోధనలు చేయనుంది. భూగోళం వంటి గ్రహాలు మరేమైనా ఉన్నాయేమో అన్న అంశంపై కూడా శోధించనుంది. నేడు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాల్లో నిర్మాణ పనులు ప్రారం భం కానున్నాయి. ఆస్ట్రేలియాలోని మార్చిసన్ ప్రాంతంలో 74 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో క్రిస్మస్ చెట్లు వంటి దా దాపు 1,00,000 పైగా యాంటెన్నాలను నిర్మించనున్నారు. ఎస్‌కేఏ లాసైట్ ప్రాజెక్టు నిర్మాణ డైరెక్టర్ ఆంటోనీ షింకెల్ మాట్లాడుతూ తొలిసారి ఇటువంటి టెలిస్కోప్ నిర్మిస్తున్నామని వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా రేడియో, ఆప్టికల్ టెలిస్కోప్‌లు ఉన్నా దీంతో వాటిని పోల్చలేమని ఆయన పేర్కొన్నారు. దీని నిర్మాణానికి సంబంధించిన ఆలోచన 1990ల్లో వచ్చింది. 2003లో ఈ ప్రాజెక్టుపై పనిచేయడం మొదలుపెట్టామన్నారు. బిగ్ బ్యాంగ్ తర్వాత విశ్వనిర్మాణం తొలినాళ్లలోకి చూడటానికి భారీ టెలిస్కోప్ అవసరమన్నా రు. ఈ టెలిస్కోప్ నిర్మాణ పనులు వచ్చే ఏడాది నుంచి చురు గ్గా జరుగుతాయని భావిస్తున్నారు. 2028 నాటికి ఈ పను లు పూర్తవుతాయని అంచనావేశారు. అదే సమయంలో దక్షిణాఫ్రికాలో 197 భారీ డిష్‌లను ఏర్పాటు చేస్తారు

# వ్యవసాయం పండుగగా మారాలంటే..

ప్రపంచంలోని అతిపెద్ద వ్యవసాయ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటి. అమెరికా తర్వాత అత్యధిక వ్యవసాయ భూమి ఉన్న దేశం భారత్, కానీ దిగుబడిలో ఆ దేశం కన్నా నాలుగు రెట్లు వెనుకబడి ఉంది. మన దేశంతో పోల్చినపుడు చైనా సేద్యపు భూమి తక్కువైనా దిగుబడి మాత్రం ఎక్కువ. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడున్నర దశాబ్దాలు గడిచినా ఇతర రంగాల్లో మాదిరిగా అభివృద్ధి ఫలాలను దేశంలో సింహభాగం రైతులు దక్కించుకోలేకపోయారు. ప్రభుత్వం వ్యవసాయంలో పరిశోధ న, అభివృద్ధి మీద దృష్టి పెట్టి రైతులకు పంటల వైవిధ్యంపై అవగాహన కలిపిస్తే వ్యవసాయోత్పత్తిని రెండింతలు చేయగల సమర్థులు మన కర్షకులు. ఆరుగాలం శ్రమించినా, ప్రభుత్వాల నిష్క్రియాపరత్వం వల్ల, ఫలితం దక్కని రైతాంగం ఇప్పుడిపుడే ప్రగతి పథంలో పరుగు ఆరంభించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పిఓ), అంకుర సంస్థల సాయంతో ఆధునిక సేద్య పద్ధతులు అనుసరించడం ఆరంభించారు. రైతులకు సాంకేతికతను పరిచయం చేయడంలో వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు, పరిశోధనా సంస్థలు తోడ్పాటు అందిస్తున్నాయి.

వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించడానికి 2014 నుండి కేంద్ర ప్రభుత్వం సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) అధ్యయనం ప్రకారం దేశ వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ 45 శాతం వరకు ఉంది. ఉత్తరప్రదేశ్, హర్యానా, పంజాబ్ రాష్ట్రాలు ఈ విషయంలో ముందంజలో ఉన్నాయి. వాస్తవానికి మన దేశంలో 86 శాతం సన్న, చిన్నకారు రైతులే కావడం యాంత్రీకరణకు ప్రతిబంధకంగా మారింది. అత్యాధునిక పరికరాలు కొనుగోలు చేయడం, నిర్వహించడం వారి శక్తికి మించిన భారం అవుతోంది. సాగు లాభసాటిగా మారాలంటే ఖర్చులను తగ్గించాలి. యాంత్రీకరణతోనే ఇది సాధ్యం.

చిన్న, సన్నకారు రైతులకు అనుగుణంగా వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించడానికి కేంద్రం కృషి చేయాలని, పరిశోధనకు, అభివృద్ధికి పెట్టుబడులు పెంచాలని పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇటీవలే సిఫార్సు చేసింది. అన్నదాతలకు అండగా నిలిచేలా, వారికి అవసరమైన సేవలు ఒకేచోట అందించేందుకు వీలుగా కేంద్రం పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది. మొత్తం 2.80 లక్షల ఎరువుల దుకాణాలను కిసాన్ సమృద్ధి కేంద్రాలుగా మార్చాలన్నది కేంద్ర ప్రభుత్వ లక్ష్యం. వీటిలో రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలతో పాటు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న పథకాలు, కార్యకలాపాలపై



అవగాహన కలిపిస్తారు. ఏ ప్రాంతంలో ఎటువంటి పంటలను పండిస్తే లాభదాయకమో రైతులకు వివరిస్తారు.

ప్రస్తుతం వరి, గోధుమ పంటల్లో మాత్రమే యాంత్రీకరణ అధికంగా ఉంది. వాణిజ్య, ఉద్యాన, ఇతర ఆహార పంటల్లో కూడా యాంత్రీకరణ ఊపందుకోవాలి. ఇందుకు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పిఓ), ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు చేయూత నివ్వాలి. ఆదాయాలు కొరవడి, సంక్షోభంలో చిక్కుకుపోయిన వ్యవసాయ రంగంలో ప్రభుత్వాల నిర్లక్ష్యపూరిత వాణిజ్య విధానాలు అపార నష్టం కలుగజేస్తున్నాయి. ఉదాహరణకు ఏటా ఉల్లి, టమోటా తదితరాల ధరల్లో తీవ్ర ఒడిదుడుకులు మనం చూస్తున్నాం. 2022 లో ఉల్లికి ధర లేక మన రైతులు వాటిని రోడ్లపై పారబోస్తుంటే, అంతర్జాతీయంగా ఉల్లి ధరలు భగ్గున మండి పోయాయి. అంతర్జాతీయంగా అంది వచ్చిన అవకాశాన్ని మన రైతులకు మేలు కలిగేలా మలచలేక పోవడం నిస్సందేహంగా పాలకుల వైఫల్యమే. భారత్‌లో అధిక దిగుబడులు సాధించే సత్తా ఉన్న అన్నదాతలు ఉన్నారు. అయినా సాగు ఎగుమతులు పెరగకపోగా వేల కోట్ల రూపాయల విలువైన మన వ్యవసాయ ఉత్పత్తులు విదేశాల్లో తిరస్కరణకు గురవుతున్నాయి. రైతులకు అంతర్జాతీయ ప్రమాణాల పట్ల అవగాహన కల్పించి, వాటిని ఆచరించేలా చేయడంలో ఆయా రాష్ట్రాల వ్యవసాయ శాఖల వైఫల్యమే ఈ దుస్థితికి కారణం.

ప్రస్తుతం వ్యవసాయరంగం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు ముఖ్యమైన పరిష్కారం రైతులు సంఘటితం అవ్వడం, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్ పి ఓ) ఏర్పాటు చేసుకోవడమే. విస్తరణ, ఆర్థిక, మార్కెటింగ్ లాంటి సేవలు గ్రామస్థాయి వరకు అందించి, పంట ఉత్పత్తులను గ్రామ స్థాయిలో సేకరించి అమ్మడం వంటి ప్రధాన సేవలు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా అందించి రైతులకు మంచి ధరలు లభించేలా చేయవచ్చు. ప్రభుత్వ పరంగా తయారీ రంగానికి, పారిశ్రామిక రంగానికి అందుబాటులో ఉన్న ప్రయోజనాలకు దీటుగా వ్యవసాయానికి కూడా తగినన్ని ప్రయోజనాలు అందించాలి. రుణాలను సులభంగా అందుబాటులో ఉంచడం, మార్కెటింగ్ సౌకర్యం, శాస్త్రీయమైన మద్దతు ధర, దిగుబడి అనంతరం పంటల నిర్వహణ కోసం మౌలిక సదుపాయాలు, ఆధునిక ఉపకరణాలు తదితర ప్రయోజనాలను కల్పించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి.

# ఓపీఎస్ కోసం ఎదురుచూపులు

2004 జనవరి 1 తర్వాత నియమితులైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు నూతన పెన్షన్ స్కీం (ఎన్పీఎస్) లేదా (సీపీఎస్)ను వర్తింప చేస్తూ భారత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకంలో 18 నుండి 60 సంవత్సరాల వయసు గల భారత పౌరులు ఎవరైనా చేరవచ్చు. అప్పటివరకు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్)ను రద్దుచేసి దాని స్థానే సీపీఎస్‌ని తీసుకువచ్చారు. సీపీఎస్ విధానాన్ని కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు దేశంలోని మెజారిటీ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. పెన్షన్ల ఆర్థిక భారం ప్రభుత్వాలపై పడకుండా ఉండడానికి ఈ సీపీఎస్‌ని తీసుకువచ్చారు. కానీ ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రతను విస్మరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీవోఎంఎస్ 653 తేదీ. 22-9 -2004 ప్రకారం 1 సెప్టెంబర్ 2004 నుండి సర్వీసులో చేరిన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఉద్యోగులు, విశ్వవిద్యాలయాల ఉద్యోగులు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ పొందుతున్న సంస్థల్లోని ఉద్యోగులు, అటానమస్ కార్పొరేషన్ పరిధిలోని ఉద్యోగులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సీపీఎస్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్వయించుకుంటూ 23 ఆగస్టు 2014 న జీవో ను జారీ చేసింది. దీంతో 1 సెప్టెంబర్ 2004 తర్వాత నియమితులైన రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అందరినీ సీపీఎస్ పరిధిలోకి తీసుకువచ్చినట్లు అయింది. రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో అటెండర్ నుంచి ఐఏఎస్ అధికారుల వరకు దాదాపు రెండు లక్షల మంది ఉద్యోగులు కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) పరిధిలో పనిచేస్తున్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు సీపీఎస్ పరిధిలో పని చేయడం వల్ల రిటైర్మెంట్ సమయంలో వచ్చే 50% పెన్షన్, కుటుంబ సభ్యులకు 30% పెన్షన్, కనీసం 16 లక్షల గ్రాట్యుటీ, కమ్యూటేషన్ వంటి సౌకర్యాలను కోల్పోతున్నారు. సీపీఎస్ ఉద్యోగి, ఉద్యోగంలో ఉండగా మరణిస్తే వారికి వచ్చే పెన్షన్ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ల కన్నా తక్కువ ఉన్న సందర్భాలు ఉన్నాయి. సామాజిక ఆర్థిక భద్రత లేక వారి కుటుంబాలు వీధిన పడ్డాయి. వారి కుటుంబాలకి భద్రత కల్పిస్తూ భరోసా ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సీపీఎస్ ఉద్యోగి తన బేసిక్ పే డిఏలలో కలిపి 10%, మ్యాచింగ్ గ్రాంట్ గా ప్రభుత్వం నుంచి మరో 10% సొమ్మును కలిపి నేషనల్ పెన్షన్ స్కీం ట్రస్ట్(ఎన్ పి ఎస్ టి)లో జమ చేస్తారు ఉద్యోగికి కేటాయించిన పర్మనెంట్ రిటైర్మెంట్ అకౌంట్ నెంబర్(ప్రాన్)లో ఈ సొమ్ము జమవుతుంది. ఉద్యోగి పదవి విరమణ పొందే వరకు జమ అయిన మొత్తం నుంచి 60% డబ్బును మాత్రమే ఉద్యోగికి నగదుగా చెల్లిస్తారు. మిగతా 40% డబ్బును భారతీయ స్టాక్ మార్కెట్లో పెట్టుబడిగా పెడతారు. దానిపై వచ్చే లాభాన్ని నెలవారి పెన్షన్ కింద రిటైర్డ్ ఉద్యోగికి చెల్లిస్తారు. ఒకవేళ షేర్ మార్కెట్లో నష్టాలను చవిచూస్తే ఉద్యోగి డబ్బుల నుంచి తీసుకుంటారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల డబ్బులు స్టాక్ మార్కెట్లో పెట్టి స్టాక్ మార్కెట్ లాభనష్టాలపై ఉద్యోగి పెన్షన్ ఇవ్వడం అనేది చాలా విచారకరం. వారి సొమ్ముకు ఆర్థిక భద్రత లేకుండా పోతుంది. సీపీఎస్ విధానం నష్టదాయకంగా ఉందని దాన్ని రద్దు చేసి ఓపీఎస్ ని అమలు చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నాయి. కొన్ని రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడం వల్ల మిగతా రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెరిగింది. ఉద్యోగుల ఉపాధ్యాయుల ఆకాంక్షలను గుర్తించి అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సీపీఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరిస్తామని ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఏండ్లుగా సీపీఎస్ రద్దు కోసం పోరాటం చేస్తున్నాయి.రాష్ట్రం లో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం సీపీఎస్ ని రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరిస్తుందని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. రెండు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపుతారని ఆశిస్తున్నారు.

# ప్రైవసీ ప్రమాదకరం

ప్రధాన మంత్రి నుంచి పల్లెల్లో నివసించే సామాన్య పౌరుల దాకా ఈ డీప్ ఫేక్ బాధితులుగా మిగులుతున్నారు. ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చినాక డీప్ ఫేక్‌ల బెడద నిత్యకృత్యమైంది. ఏఐ సాంకేతికతను ఉపయోగించి సెలబ్రిటీల ఫేస్‌లను చాలా సులభంగా మార్ఫింగ్ చేస్తున్నారు. ముఖంతో పాటు హావభావాలు, ముఖ కవలికలను అచ్చు గుద్దినట్టు దించేస్తున్నారు. దీంతో ఒరిజినల్ వీడియోలకు ఫేక్ వీడియోలకు కొంచెం కూడా తేడా లేకుండా చేస్తున్నారు. వాయిస్‌లను సైతం ఒరిజినల్‌గా మాట్లాడినట్టే సృష్టిస్తున్నారు.

ఈ టెక్నాలజీని క్రియేటివ్, ఎంటర్‌టైన్‌మెంట్ కోసం రూపొందించారు. అసాధ్యం అయిన వాటిని ఈ టెక్నాలజీతో సుసాధ్యం చేసి చూపించవచ్చు. యమదొంగ అనే సినిమాలో సీనియర్ ఎన్టీఆర్ వచ్చి జూనియర్ ఎన్టీఆర్ తో స్టెప్పులు వేశాడు. ఇలా చాలా మంది నటీనటులు చనిపోయాక తెరపై తళుక్కున మెరిశారు. ఇదంతా డీప్ ఫేక్ ద్వారానే సాధ్యమైంది. వీటిని మంచి కోసం వాడినంత వరకు బాగానే ఉంటుంది. కానీ చాలా మంది కేటుగాళ్లు దీన్ని ఆసరాగా చేసుకుని ఏఐ టెక్నాలజీని ఉపయోగించి అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మంచికోసం తయారు చేసిన ఏఐ టెక్నాలజీని ఇతరులను మోసం చేయడానికి, సంస్థలు, ప్రభుత్వాలను మోసం చేయడానికి వినియోగిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ 2020 ఎన్నికల సమయంలో పలుమార్లు డీప్ ఫేక్ బారిన పడ్డారు. మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, డొనాల్డ్ ట్రంప్ సైతం డీప్ ఫేక్ మాయాజాలంతో ఇబ్బందులు పడ్డారు. యుద్ధ సమయంలో పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సైతం సంచలన ప్రకటనలు చేసినట్లు ఈ ఫేకర్లు చాలా పుకార్లే సృష్టించారు. ఆ మధ్య ఒక జర్నలిస్టు బిల్ గేట్స్‌ను చాలా సీరియస్‌గా ప్రశ్నలు అడిగి ఇబ్బందులు పెట్టినట్లు సోషల్ మీడియాలో ఓ వీడియో వైరల్ అయింది. అది కూడా డీప్ ఫేక్ మాయాజాలమే. ఇటీవల చాలా మంది బాలీవుడ్, టాలీవుడ్ సెలెబ్రిటీలు వివిధ రకాల బ్రాండ్లను ప్రమోట్ చేస్తున్నట్లు వస్తున్న వార్తలన్నీ డీపీ ఫేక్ గాళ్లు చేసిన ఘన కార్యాలే. డీప్ ఫేక్‌ను అరికట్టడానికి ప్రత్యేకమైన చట్టాలు తేవాల్సిన అవసరం ఉంది. బలమైన చట్టం లేకుంటే డీప్ ఫేక్‌ను తయారు చేసేవాళ్లు మరింత విచ్చలవిడిగా రెచ్చిపోయే ప్రమాదం ఉంది. దీని ప్రభావం అన్ని వ్యవస్థలపై తీవ్రంగా పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐటీ చట్టంలోని 66డి, 67, 67ఎ కింద కంప్యూటర్ ద్వారా మోసం చేయడం, వ్యక్తిగత ప్రతిష్ఠకు భంగం కలిగించడం అనే నేరాలకు జైలు శిక్ష, భారీ జరిమానాలు విధించవచ్చు. ఐపీసీ సెక్షన్ 500 కంద పరువు నష్టం కలిగించినందుకు శిక్షించవచ్చు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే డీప్ ఫేక్ ఘటనలను అదుపు చేయడానికి కఠిన చట్టాలు తీసుకురావాలి. ప్రజలకు అవగాహన కల్పించాలి. ఒక వీడియో, ఫొటో, స్పీచ్ చూడగానే దాన్ని నిశితంగా పరిశీలించాలి. ఫేక్ కంటెంట్ అని అనుమానం ఉంటే దాన్ని ఇతరులకు ఫార్వర్డ్ చేయకూడదు. అలాంటి మీ మొబైల్‌కు వస్తే వెంటనే డిలీట్ చేయాలి. వ్యక్తిగత ఆడియో, వీడియోలను ఇతరులకు పంపకూడదు. బ్యాంకు ఖాతాలు, లావాదేవీలు, అకౌంట్ నంబర్లను ఫోన్లలో ఎవరికీ చెప్పకూడదు. మీ ఫోన్ నుంచి సింగిల్‌గా ఉన్న ఫొటోలు షేర్ చేయకపోవడం మంచిది.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**- ఎమ్మెల్యే అనీల్ జాదవ్**

**వాస్తవ నేస్తం,భీంపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఇందిరమ్మ కానుకగా ఇచ్చే ఒక్క లక్ష, ఒక తులం బంగారం పథకం వెంటనే అమలు చేస్తే లబ్ధిదారులకు లాభం చేకూరుస్తుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మంగళవారం భీంపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమవేశంలో వివిధ గ్రామాలకు చెందిన 53 మంది లబ్ధిదారులకు, నాయకులతో కలిసి కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో 3 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. మాజీ సీఎం కెసిఆర్ హయాంలో పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ రాష్టంగా నిలిపారని అన్నారు. అనంతరం మండలంలోని నీపాని గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ షేక్ కాశిం కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు దైర్యన్ని ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, తహసీల్దార్ హరిదస్,మండల కన్వీనర్ మేకల నాగయ్య, వైస్ ఎంపీపీ గడ్డం లస్మన్న, కో ఆప్షన్ సభ్యుడు జాహుర్ అహ్మద్, డిఈ శివరాం, ఎంపీటీసీ భోజన్న, మాజీ సర్పంచ్ మడావి లింబాజీ, నాయకులు మహేందర్ యాదవ్, నరేందర్ యాదవ్, మర్చెట్టీ అనిల్, రవీందర్ జాదవ్, ధరం సింగ్, షేక్ రౌఫ్, రజనీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

**- తహసిల్దార్ ఫర్హీన్ షేక్**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** ప్రభుత్వ ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సంగారెడ్డి మండల తహసిల్దార్ ఫర్హీన్ షేక్ అన్నారు. సంగారెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంగారెడ్డి మండలంలోని వివిద గ్రామాలలో ప్రభుత్వ భూమిని గుర్తించే ప్రక్రియ మొదలైందని అన్నారు. గుర్తుంచిన భూమిలో ప్రభుత్వ భూమి అని బోర్డులు పెడతామని ఆమె అన్నారు. కల్వకుంటలో 395, 396 అనే సర్వే నెంబెర్లను ప్రబుత్వ భూమిగా గుర్తించబడిందని అన్నారు. అదేవిదంగా 350 సర్వే నెంబర్ గల భూమిని 224 కింద 19 గుంటలు కబ్జా చేశారని అన్నారు. దాన్ని వెంటనే స్వాదినం చేసుకున్నామన్నారు. అదేవిదంగా హనుమాన్ గడ్డలో 256 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. అందులో కొంత భూమిని పేదలకు అస్సైండ్ చేయడం జరిగింది అని అన్నారు. ఎలెక్షన్ సమయంలో కొందరు భూకబ్జాదారులు ఆ సమయాన్ని ఆసరాగా తీసుకొని భూకబ్జా చేశారని చెప్పారు. ప్రజలు ఇలాంటి అస్సైండ్ భూములను కొని మోసపోవద్దు అని సూచించారు. అలాగే ఇస్మాయిల్ ఖాన్ పేట్, హనుమాన్ గడ్డలో ఇసుక ఫిల్టర్లు మళ్ళీ నడిపేస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు.

## పెండింగ్ లో ఉన్న విడుదల చేయాలి

**- మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి**



**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** ప్రభుత్వ హాస్పిటల్ లో ఎన్.హెచ్.ఎం పరిధిలో పనిచేస్తున్న స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎంల గత రెండు నెలల నుండి వేతనాలు అందక అనేక ఇబ్బంది పడుతున్న ఉద్యోగులకు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ డాక్టర్ వాణికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.హెచ్.ఎం పరిధిలో పనిచేస్తున్న, స్టాఫ్ నర్స్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం లకు గత రెండు నెలల నుండి వేతనాలు అందక అనేక ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. వేతనాలు లేకపోతే కుటుంబం పోషించడం చాలా కష్టమని అన్నారు. కుటుంబాన్ని వదిలేసి ప్రజల ఆరోగ్యాలు కోసం నిరంతరం పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు ఇవ్వకపోతే ఎలా అని అన్నారు. పెండింగ్ లో ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల ఆరోగ్యాలు నిరంతరం మేము ప్రజలకు సేవలు అందిస్తుంటే ప్రభుత్వం మాత్రం మాకు వేతనాలు సరైన సమయంలో కూడా ఇవ్వకపోతే మేము ఎలా పని చేయాలని మేము ఏమి తినాలని అన్నారు. ప్రతి నెల ఒకటో తారీకు వరకు వేతనాలు ఇవ్వకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎన్.హెచ్.ఎం పరిధిలో పనిచేసిన ఉద్యోగులందరికీ వేతనాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మాధవి, సంపూర్ణ, శ్రావణి, గీత, తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ ఇన్స్ పెక్టర్ ప్రేమ్ కుమార్ సస్పెండ్



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** శేరిలి ంగంపల్లి నియోజకవర్గం మియాపూర్ ఇన్స్ పెక్టర్ ప్రేమ్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ ఉన్నత అధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఫిర్యాదు చేయడం కోసం పోలీసు స్టేషన్ కు వచ్చిన తనతో దురుసుగా ప్రవర్తించినట్లు సైబరాబాద్ సిపి అవినాష్ మహంతికి కంప్లైంట్ చేసిన మహిళ విచారణలో నిజమని తేలడంతో సైబరాబాద్ అవినాష్ మహంతిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడవో




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడవో కార్యక్రమంలో భాగంగా మంగళవారం తార కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోక్సో, పోష్ చట్టాలపై మహిళలు అవగాహన కల్పించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో వారోత్సవాల్లో భాగంగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమేష్ కుమార్, ఎస్సై నాగలక్ష్మి, ప్రిన్సిపల్ రత్న ప్రసాద్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి, షీ టీమ్స్ సిటీ మెంబర్స్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, తదితరులు ఫాల్గొన్నారు.

## పని ప్రదేశంలోనే పాఠశాల చేయించిన జీ.చంద్రబాబు నాయుడు




**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** తెలంగాణాలోని ఇటుక బట్టీల యజమానులు, వీరిలో చాలా మంది ఒకప్పుడు పిల్లలను పనిలో పెట్టుకున్నారు. ఇప్పుడు ఈ పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్చడానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుందుగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇటుకల బట్టి యజమాని జీ.చంద్రబాబు నాయుడు తల్లిదండ్రులు బట్టీల వద్ద పనిచేసే ఈ పిల్లలను వారి విద్యను కొనసాగించడానికి వర్క్సైట్ పాఠశాలలు దుందుగల్ గ్రామ పెద్దలు, బట్టి యజమాని చంద్రబాబు నాయుడు గ్రామంలో ఇటుక బట్టిల వలస కార్మికుల బాల బాలికల పాఠశాలను ప్రారంభించారు. ఇలాంటి పాఠశాలలు ఇటుక బట్టీల యజమానులు తమ వంతు సహాయ సహకారాలు అందించడంతో పాటు, పిల్లలకు మధ్యాహ్న భోజనం కోసం డిస్టిక్ అడ్మినిస్ట్రేషన్ కిలోకు రూ.1 చొప్పున బియ్యం అందించడంతో పాటు మంచి చెడులో అన్నిటి విషయాల్లో ముందున్న బట్టి యజమాని జి.చంద్రబాబు నాయుడు. తన దగ్గర పని చేస్తున్న తల్లిదండ్రుల పిల్లలను క్రమశిక్షణ మార్గంగా "వర్క్సైట్ పాఠశాలలు" ద్వారా పిల్లలకు దగ్గరుండి ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పనికి వచ్చిన తల్లిదండ్రులు ఇటికల బట్టి యజమాని చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధి పనులపై మేయర్ సమీక్ష సమావేశం



**వాస్తవ నేస్తం,కుత్బుల్లాపూర్:** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన కోలన్ నీలా, కమీషనర్ రామకృష్ణ రావు, ఎస్.ఈ సత్యనారాయణ, ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పలు అభివృద్ధి పనులు, పెండిగ్లో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు, కావాల్సిన నిధులు, అవసరమైన మౌలిక సదుపాయాల గురించి చర్చా సమావేశం నిర్వహించడం జరిగింది. భాగంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కృషి, పెండింగ్ దశలో ఉన్న పలు నిర్మాణ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజ్లు, పార్క్ల అభివృద్ధి, ట్రాఫిక్ ఇబ్బందులు నియంత్రణ, రోడ్ ప్యాచ్ వర్క్స్, విద్యుత్ తీగలకు అడ్డుగా పెరిగిన చెట్ల కొమ్మలు, వాటి తొలగింపు, లేక్ డెవలప్మెంట్, వంటి విషయాలపై ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, ఎలక్ట్రికల్, హార్టికల్చర్, ఆయా విభాగాల అధికారులతో మేయర్ చర్చించారు. ఈ సమావేశంలో ఎన్ఎంసి ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** రాష్ట్ర ముఖ్యమంత్రి, ఏనుముల రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్పల్లి సర్కిల్ హైదర్ నగర్ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను ఊరేగించి, దహనం చేయడం జరిగింది. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పై వ్యాఖ్యలు బిఆర్ఎస్ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనం, ఇకముందు ఎవరైనా ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే మా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తల చెప్పులు వారి నాయకుల మెడలో పడతాయని హెచ్చరించారు, మీడియా లో వచ్చిన వార్తలను సుమోటోగా తీసుకోని పోలీస్ లు కేసు నమోదు



చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, కూన సత్యం గౌడ్, బసంత్ రాజ్, ఎండి ఫయాజ్, డి.గోపాల్, యాదయ్య, ఏకాంత్ గౌడ్, రాజిరెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పార్కు పనులను అధికారులతో పరిశీలించిన ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,కూకట్పల్లి:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం కెపిహెచ్బి ధనలక్ష్మి సెంటర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న పార్కు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులతో మాట్లాడుతూ పార్కు అత్యంత సుందరంగా తీర్చి దిద్దుతున్నారని కొనియాడుతూ మిగతా పనులు కూడా సత్వరమే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అలాగే చివరన కాంపౌండ్ వాల్ నిర్మించి ఆహ్లాదకరమైన మొక్కలు పెంచాలని, పిల్లలు ఆడుకోవడానికి ఇంకా ఏమైనా నూతన పరికరాలు కావాలంటే వెంటనే తెలపాలని సూచించారు. అలాగే ప్రజలు కూడా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యమిస్తూ ప్రతిరోజు కొంత సమయం వ్యయామానికి కేటాయించాలని.. అందుకే ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలతో ప్రతి డివిజన్లోనూ గత 10 ఏళ్లుగా పార్కులు, ఇండోర్ స్టేడియంలు నిర్మించుకుంటూ వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ సత్యనారాయణ, డిఈ ఆనంద్ అధికారులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త నిర్వహించే కార్మిక సమ్మెను విజయవంతం చేయండి



**వాస్తవ నేస్తం,భీంపూర్:** ఈ నేల 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న అన్నారు. మంగళవారం ఆశ కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలతో కలిసి సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కార్మికులతో వెట్టి చాకిరి చేపించి కార్మికులను నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఈ నేల 16 న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను కార్మికులు అందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటమ్మ, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు ఇంద్రజ్, తులసి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు సుజాత, ప్రియ ముక్త, స్వప్న, ద్రోపద, తదితరులు పాల్గొన్నారు.

# కేవీపీఎస్ రాష్ట్రస్థాయి సమావేశాలను విజయవంతం చేయండి

**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల కేంద్రంలో మంగళవారం మంద సత్యానందం, అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు కర్లకుంట నరేష్ మాట్లాడుతూ.. కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) రాష్ట్రస్థాయి సమావేశాలు ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మం పట్టణంలోని జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ లో నిర్వహిస్తున్న సందర్భంగా ఈనెల 11వ తేదీన రాజ్యాంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అంశంపై రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సెమినార్ లో ప్రధాన వక్తగా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ కాశీం ప్రసంగిచనున్నట్లు వారు తెలిపారు. వక్తలుగా కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్ వెస్లీ, స్కైలాబ్ బాబు, జిల్లా ఉపాధ్యక్షురాలు మాచర్ల భారతి లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మంద సత్యానందం, కెవిపిఎస్ మండల కార్యదర్శి గార్లపాటి



రమేష్, కెవిపిఎస్ సీనియర్ నాయకులు ఏసుపోగు బాబు, కోట కాటయ్య, ఉప్పర శ్రీను, తాళ్లూరి బాబు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్క సుమన్‌పై కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై కేసు నమోదు చేయాలని కోరుతూ మండల కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రిని ఇష్టం వచ్చినట్టు దూషించడం సరికాదని, ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన తీవ్రరూపం దాలుస్తోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్మల్ డెలివరీలపై అవగాహన కల్పించాలి



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ పూజారెడ్డి అధ్యక్షతన ఆశావర్కర్ లతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులకు నార్మల్ డెలివరీలు, ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకుంటే తల్లి బిడ్డలకు ఎలాంటి ప్రమాదం ఉందన్నారు. ఈ నెల 12న జరిగే నట్టల నివారణ కార్యక్రమంపై చర్చ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు భోజన్న, గంగన్న, ఏఎన్ఎంలు ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే



**వాస్తవ నేస్తం,ముథోల్:** నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ నాయకులు భోస్లే నారాయణ రావు పటేల్ ఆధ్వర్యంలో మంగళవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని అన్నారు. పార్టీలకు కార్యకర్తలే పట్టుకొమ్మలు అని అన్నారు. ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి ని కలిసిన చిన్నబీరవల్లి ఎంపీటీసీ



**వాస్తవ నేస్తం,బోనకల్:** మండల పరిధిలో చిన్న బీరువల్లి గ్రామనికి చెందిన ఎంపీటీసీ చంద్ర కిరణ్ శ్రీలక్ష్మి మంగళవారం తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా హైదరాబాదులో మినిస్టర్ కోటర్స్ లో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను చేయుటకు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి గ్రామ అభివృద్ధికి సహనుకులంగా స్పందించినట్లు వారు తెలిపారు.

# అన్నదాతకు ఆత్మబంధువు ఉత్తంకుమార్ రెడ్డి

**వాస్తవ నేస్తం,అనంతగిరి:** అన్నదాతలకు ఆత్మబంధువు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని శాంతినగర్ లో ఉత్తం పద్మావతి దంపతుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు గడవకముందే కోట్ల రూపాయల నిధులను విడుదల చేసి రైతులకు నీరు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే శాంతినగర్ గ్రామంలో గత పది సంవత్సరాల క్రితం 5వేల ఎకరాలకు నీరు అందించేందుకు ఏర్పాటు చేసిన ఉత్తమ్ పద్మావతి ఎత్తిపోతల పథకాన్ని గత ప్రభుత్వాలు శిథిలావస్థకు తీసుకువచ్చాయని అన్నారు. రైతుల ఆవేదనను గమనించిన రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రూ.5 కోట్ల 30 లక్షల ను మరమ్మత్తుల నిమిత్తం కేటాయించి వాటిని విడుదల చేయడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. మండల పరిధిలోని మొగలైకోట శాంతినగర్ లకారం బొజ్జిగూడెం తండా తమ్మర గొండ్రియాల కొత్తగూడెం గ్రామాలలోని 5 వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. ఇకపై రైతులు సాగునీటికి ఎటువంటి ఇబ్బందులు పడవలసిన అవసరం ఉండదని అన్నారు.



ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, మాజీ కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, కొండపల్లి వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ నెల్లూరు వినయ్ కుమార్, ఉపాధ్యక్షుడు కృష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాకనాటి రాఘవరెడ్డి, ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ నాగుల మీరా, బుర్ర నరసింహారెడ్డి, గురుకుల స్వరూప రెడ్డి, సింగారెడ్డి కిరణ్ రెడ్డి, వడ్డేపూడి వీరబాబు, శాంతినగర్ ఎంపీటీసీ కర్ష అనూష భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ గిత్తే జ్యోతి నందకిషోర్‌ను సన్మానించిన గ్రామస్తులు

**వాస్తవ నేస్తం,ఇచ్చోడ:** మండలంలోని జల్దా గ్రామ సర్పంచ్ గిత్తే జ్యోతి నందకిషోర్ గత నెల 31వ తేదీన తమ పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా గ్రామస్తులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ.. సర్పంచ్ గిత్తే జ్యోతి నందకిషోర్ హయాంలో గ్రామంలో అభివృద్ధి పనులు పెద్ద ఎత్తున జరిగాయన్నారు. సర్పంచ్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం



**వాస్తవ నేస్తం,కోదాడ:** పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దాతలు కోదాడ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, నారాయణరావు, కొల్లు వీరయ్య ల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని దాతలు ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,ఆలయ సెక్రటరీ కోట. తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు నెలవారి దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా నిలుస్తున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు అండ్ టీమ్



**వాస్తవ నేస్తం,ముథోల్:** ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి రక్తం అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ డోనర్స్ ను సమాచారం ఇవ్వడం. ఆపదలో తక్షణమే స్పదించి, ఆ గ్రూప్ ప్రజా సేవకే పయనం సాగుతోందని చెప్పొచ్చు. మంగళవారం బైంసా పట్టణంలో జి.డి ఆర్ ఆసుపత్రిలో బైంసా కు చెందిన దీపక్ అనే ఓ రోగి వృద్ధుడు ఆసుపత్రిలో వైద్యురాలు సుమల చికిత్స జరపగా, రక్తం అత్యవసర పరిస్థితి ఏర్పడింది. దీంతో బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు సురేష్ ను సమాచారం ఇవ్వగా స్పదించి, రూప్సన్ భయ్యా, తో పాటు మహాత్మా జ్యోతిభా పూలే పి.టి సాగర్ లు జీవనదాన్ లో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన, రక్తాన్ని రోగికి చికిత్సకు సహకరించిన రక్తదాతలకు పలువురు అభినందించారు. ప్రతి ఒక్కరూ మానవత్వ దృక్పథంతో రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని రక్తదాతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచిన్, విశాల్, సురేష్ రక్త నిల్వలు సిబ్బంది, గోపి, తదితరులు పాల్గొన్నారు.
నోరు జారకు..!

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



# స్థానిక వార్తలు

## ఘనంగా మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జన్మదినం వేడుకలు



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం** :మండలంలోని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దిగంబర్ జన్మదిన వేడుకలను మిత్రులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు ఎల్లప్పుడూ మీ ఆదరభిమానాలు ఇలాగే ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భోజన్న, శేఖర్, సాయిలు, మల్కన, సరిల్,చాకలి గోపి,శోభన్, మధుకర్, సుదన్, సాయి, కలిసిజన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ జానకి షర్మిల




**వాస్తవ నేస్తం,నిర్మల్:** తెలంగాణా రాష్ట్ర డీజీపీ రవి గుప్త మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల పాల్గొన్నారు. డీజీపీ ప్రధానంగా రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో భైంసా ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, నిర్మల్ డిఎస్పీ గంగారెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ రవీందర్ రెడ్డి, డిసిఆర్బి సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసభ్యకర ఫార్వర్డ్ మెసేజ్ లు చేసిన వాట్సప్ గ్రూపు అడ్మిన్, గ్రూపు మెంబర్లపై చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ గౌష్ ఆలం**



**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** మహిళలు, చిన్నపిల్లల సంబంధించిన లైంగిక వేధింపులకు సంబంధించిన విషయాల వీడియోలను, ఫోటోలను మరియు వారి యొక్క వివరాలను సోషల్ మీడియాలో పెట్టరాదు అని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. మహిళలు చిన్నపిల్లలపై జరిగిన లైంగిక వేధింపులకు, అత్యాచార కేసులకు సంబంధించిన వీడియోలను, ఫోటోలను బహిర్గతం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ హెచ్చరించారు. జిల్లా ప్రజలందరూ మహిళలకు సంబంధించిన, చిన్నపిల్లలకు సంబంధించిన, అత్యాచారం, లైంగిక వేధింపులకు సంబంధించిన ఎలాంటి వీడియోలను, ఫోటోలను పరస్పరం వాట్సాప్ గ్రూపుల నందు కానీ సోషల్ మీడియా నందు కానీ పోస్ట్ చేసిన యెడల వారిపై చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు. సుప్రీంకోర్టు యొక్క ఆదేశాల మేరకు అమ్మాయిలు కానీ, అబ్బాయిలు గాని, బాలికల, మహిళల లైంగిక వేధింపులు, లేదా అత్యాచారానికి సంబంధించిన వీడియోలను పేర్లను బహిర్గతం చేయరాదు అలాగే సామాజిక మాధ్యమాలలో మిత్రులకు గాని సంబంధిత గ్రూపులలో గాని పోస్ట్ చేసిన ఎడల పోలీసు వ్యవస్థ చట్టపరమైన ఖచ్చితమైన చర్యలను తీసుకుంటుందని చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరూ సమానమేనని తెలిపారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడవో




**వాస్తవ నేస్తం,సంగారెడ్డి:** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడవో కార్యక్రమంలో భాగంగా మంగళవారం తార కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పొక్సో, పోష్ చట్టాలపై మహిళలు అవగాహన కల్పించారు. అనంతరం బేటి బచావో బేటి పడావో వారోత్సవాల్లో భాగంగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రమేష్ కుమార్, ఎస్సై నాగలక్ష్మి, ప్రిన్సిపల్ రత్న ప్రసాద్, భరోసా కోఆర్డినేటర్ దేవలక్ష్మి, షీ టీమ్స్ సిటీ మెంబర్స్, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, తదితరులు ఫాల్గొన్నారు.

# గ్రామపంచాయతీల అభివృద్ధిలో ప్రత్యేక అధికారులదే కీలక పాత్ర






**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** గ్రామపంచాయతీల అభివృద్ధిలో ప్రత్యేక అధికారులదే కీలక పాత్ర అని, గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రత్న గార్డెన్ లో ప్రత్యేక అధికారులు, పంచాయితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్త తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 468 గ్రామపంచాయతీలకు 184 మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, ఈనెల రెండవ తేదీన వీరు బాధ్యతలు స్వీకరించారని తెలిపారు. ఈ నెల 7 నుండి 15వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టాలపై ప్రత్యేక అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పంచాయతీ కార్యదర్శుల సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామపంచాయతీలలో నిత్యం జరిగే పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించాలని అన్నారు. మురుగు కాలువలను శుభ్రం చేయించాలని, ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా సేకరించాలని, హరితహారం క్రింద నాటిన మొక్కలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నర్సరీలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డుల నిర్వహణ, విద్యుత్ దీపాల ఏర్పాటు పై పర్యవేక్షించాలని, ప్రతి రెండు నెలలకు జరిగే గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు అధ్యక్షత వహించి ఆదాయ వ్యయాలపై సమీక్షించాలని, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపొందించి (ఇ గ్రామ స్వరాజ్ పోర్టల్) లో నమోదు చేయాలని అన్నారు. ఈ నెల 28 వరకు 100 శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉత్తమ గ్రామ పంచాయతీ లకు అవార్డులు అందిస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతిలలో నిర్వహించాల్సిన ప్రధాన బాధ్యతలను గురించి వివరించారు. అంతకుముందు జిల్లా పంచాయతి అధికారి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా గ్రామ పంచాయతి విధులు, విదానాలపై, ఇరిగేషన్ అధికారులు నీటి క్లోరినేషన్ పై, జిల్లా గ్రామీణ అభివృధి అధికారి ఉపాధి హామీ పనుల గురించి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మిషన్ భగీరథ ఎస్ఈ సురేష్, ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాగోబా జాతర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి






**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్:** నాగోబ జాతరను ఘనంగా, సాంప్రదాయ బద్ధంగా నిర్వహించేందుకు పటిష్ఠ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల నెల 9 నుండి 15 వరకు నిర్వహించనున్న జాతర ఏర్పాట్లపై మంగళవారం ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ దర్బార్ హాల్ లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఆలయ ప్రాంగణంలో చేపట్టనున్న జాతర ఏర్పాట్లను కలెక్టర్, పిఒ , ఎస్పీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం దర్బార్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గిరిజనుల ఆరాధ్య దైవం నాగోబ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 9న రాత్రి మహాపూజ తో జాతర ప్రారంభమౌతుందని, 12న దర్బార్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు శాఖలవారీగా చేపట్టిన పనులు 80శాతం పూర్తి అయినవని, మిగిలిన పనులను వెంటనే పూర్తి చేయాలనీ ఆదేశించారు. ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. శానిటేషన్, హైపో క్లోరైడ్ ద్రావణం పిచికారీ చేయడం నిరంతరం జరగాలని, వీధి లైట్లు, హైమాస్ లైట్ లను ఏర్పాట్లు చేయాలని పంచాయితీ అధికారులకు సూచించారు. వైద్య శిబిరాల ఏర్పాటుతో పాటు 104, 108 అంబులెన్స్ లు, వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచి వైద్య సేవలు అందించాలని వైద్యశాఖ అధికారులకు ఆదేశించారు. నీటి సరఫరా సక్రమంగా జరగాలని, మరుగుదొడ్లు అవసరమైన మేరకు ఏర్పాటు చేయాలనీ అధికారులను ఆదేశించారు. బారికేడ్స్ ఏర్పాటు చేసి దర్శనానికి పురుషులు, మహిళలకు వేరువేరుగా ప్రవేశం కల్పించాలన్నారు. జాతరకు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో రానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా సిసి కెమెరా లు, 24/7 పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలనీ పోలీస్ అధికారులను ఆదేశించారు. మర్రి చెట్టు ప్రాంతం, గోవాడ, దేవాలయ ప్రాంగణ సమీపంలోని చేపట్టిన వివిధ పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. ఇంజనీరింగ్, విద్యుత్ సరఫరా నిరంతరం కొనసాగేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. గిరిజన సాంప్రదాయ పూజ కార్యక్రమా లకు అవసరమైన పూజ సామాగ్రి, విద్యుద్దీకరణ, వంటి పనులను దేవాదాయ శాఖ అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు మాట్లాడుతూ... జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయం తో పనులు చేపట్టాలని సూచించారు. త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, పార్కింగ్, క్రీడల నిర్వహణ తదితర పనులను చేపట్టాలని అన్నారు. మహిళలు అధిక సంఖ్య లో వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైనమేరకు ఆర్ టి సి బస్ లను నడపాలని సూచించారు. జాతరలో నకిలీ ఆహార పదార్థాలు విక్రయించకుండా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. వైద్య, పోలీస్, మద్యపానం, అగ్నిమాపక శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఐ.టి.డి.ఏ. ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ.. నాగోబ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల వంటి ఏర్పాట్లతో పాటు భక్తులు, ప్రముఖులు, అధికారులకు అవసరమైన భోజన వసతి కల్పించడం జరుగుతుందని అన్నారు. అధికారులకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశం లో శిక్షణ సహాయ కలెక్టర్ వికాస్ మహతో, డీఎస్పీ నాగేందర్, జెడ్పిటిసి పుష్పలత, సర్పంచ్ రేణుక, ఆలయ కమిటీ సభ్యులు, ఈఓ రాజమౌళి, కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# ఆపదలో అండగా నిలుస్తున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు అండ్ టీమ్

**వాస్తవ నేస్తం,ముధోల్:** ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి రక్తం అత్యవసర పరిస్థితుల్లో బ్లడ్ డోనర్స్ ను సమాచారం ఇవ్వడం. ఆపదలో తక్షణమే స్పదించి, ఆ గ్రూప్ ప్రజా సేవకే పయనం సాగుతోందని చెప్పొచ్చు. మంగళవారం భైంసా పట్టణంలో జి.డి ఆర్ ఆసుపత్రిలో భైంసా కు చెందిన దీపక్ అనే ఓ రోగి వృద్ధుడు ఆసుపత్రిలో వైద్యురాలు సుమల చికిత్స జరపగా, రక్తం అత్యవసర పరిస్థితి ఏర్పడింది. దీంతో బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకులు సురేష్ ను సమాచారం ఇవ్వగా స్పదించి, రూప్సన్ భయ్యా, తో పాటు మహాత్మా జ్యోతిభా పూలే పి.టి సాగర్ లు జీవనదాన్ లో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన, రక్తాన్ని రోగికి చికిత్సకు సహకరించిన రక్తదాతలకు పలువురు అభినందించారు. ప్రతి ఒక్కరూ మానవత్వ దృక్పథంతో రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని రక్తదాతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచిన్, విశాల్, సురేష్ రక్త నిల్వలు సిబ్బంది, గోపి, తదితరులు పాల్గొన్నారు.





# ఈగల్ అవుట్‌ఫుట్ అదిరింది

రవితేజ నటించిన స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఈగల్'. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. కావ్య థాపర్, అనుపమ పరమే శ్వరన్ హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈనెల 9న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ సక్సెస్‌ఫుల్‌గా జరిగింది. రవితేజ మాట్లాడుతూ,'నవదీప్‌కు బలమైన క్యారెక్టర్ దక్కాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. ఈ సినిమాతో తనకి మంచి పేరు వస్తుందని నమ్ముతున్నాను. ఎవరూ ఊహించలేని విధంగా డైలాగ్స్ చెప్పాడు. ఇద్దరం కలిసి ఓ కామెడీ సినిమాలో చేయాలని ఉంది. తనలో చాలా మంచి హ్యూమర్ ఉంది. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకుల రియాక్షన్ కోసం ఎదురుచూస్తున్నాను. డైరెక్టర్ కార్తిక్‌కి విపరీతమైన క్లారిటీ ఉంది. అద్భుతంగా తీశాడు. ఈ సినిమా పెద్ద విజయం సాధించి తనతోపాటు మా నిర్మాత విశ్వప్రసాద్‌కి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. 'ఖచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచే సినిమా ఇది. ఇదొక గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రం' అని డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని చెప్పారు. నిర్మాత టీజీ విశ్వప్రసాద్ మాట్లాడుతూ,'రవితేజకి ప్రత్యేక కృతజ్ఞతలు. కొత్త దర్శకులు, నటులకు అవకాశం ఇచ్చినట్లే.. మా ప్రొడక్షన్‌కు వరుసగా మూడు సినిమాలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నారు. కార్తీక్‌తో మరో సినిమా చేస్తున్నాం. ఇదొక స్టయిలీష్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్. మంచి సందేశంతో పాటు అద్భుతమైన క్లైమాక్స్ ఉంటుంది' అని తెలిపారు. నవదీప్ మాట్లాడుతూ, 'రవితేజ అన్నతో కలిసి పని చేయడం గొప్ప ఆనందాన్ని ఇచ్చింది' అని అన్నారు.



# పూనమ్ పాండేకి కోర్టు నోటీసులు

ప్రముఖ నటి, మోడల్ పూనమ్ పాండే తనను తాను చనిపోయినట్లు సోషల్ మీడియాలో ప్రకటించుకొని చిక్కుల్లో పడింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న కోల్‌కతాకు చెందిన అమిత్ రాయ్ అనే వ్యక్తి.. ఏకంగా కోర్టును ఆశ్రయించారు. చనిపోయానని ప్రకటించడం ఎంతో తీవ్రమైన అంశం అని, అలాంటి ప్రకటన ద్వారా పూనమ్ పాండే తీవ్ర గందరగోళం సృష్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూనమ్ పాండే మీడియా ద్వారా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు పూనమ్ పాండేకు కోర్టు ద్వారా లీగల్ నోటీసులు పంపారు.


కాగా, గత శుక్రవారం గర్భాశయ క్యాన్సర్‌తో పూనమ్ పాండే చనిపోయినట్లు ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. స్వయంగా నటి టీమే ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. దీంతో పూనమ్ చనిపోయిందని అంతా భావించారు. ఈ మేరకు ఆమె మృతికి సంతాపంగా సోషల్ మీడియాలో పోస్టులు కూడా పెట్టారు. అయితే అనూహ్యంగా కొందరు నెటిజన్లు ఆమె మృతిపై అనుమానం వ్యక్తం చేశారు. పూనమ్ తన మరణంతో కొత్త పబ్లిసిటీ స్టంట్ చేస్తోందంటూ సోషల్ మీడియా మొత్తం చెప్పుకుంది. ఈ నేపథ్యంలో అనూహ్యంగా 'నేను చనిపోలేదు.. ఇంకా బతికే ఉన్నాను' అంటూ పూనమ్ తన సోషల్ మీడియా ఖాతాలో ఓ వీడియో రిలీజ్ చేసింది. సర్వైకల్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు ఇలా చేశానని వివరణ ఇచ్చింది. దీంతో ఆమెపై నెటిజన్లు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. క్యాన్సర్‌పై అవగాహన కోసం చనిపోయానని చెప్పడం తీవ్ర విషయం అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.



# ఛాయ్ గ్లాస్‌తో పవన్‌కల్యాణ్..

## ఓజీ స్టైలిష్ రిలీజ్ డేట్ లుక్ వైరల్

టాలీవుడ్ స్టార్ హీరో పవన్‌కల్యాణ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా ప్రాజెక్ట్ ఓజీ సాహెూ ఫేం సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి లాంఛ్ చేసిన గ్లింప్స్ నెట్టింట హాట్ టాపిక్‌గా నిలుస్తోంది. చాలా రోజుల సస్పెన్స్ తర్వాత ఓజీ ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందనే దానిపై ఇటీవలే క్లారిటీ ఇచ్చారు మేకర్స్. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. తాజాగా విడుదల తేదీని అధికారికంగా ఫైనల్ చేస్తూ కొత్త లుక్‌ను షేర్ చేసింది డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్. పవన్ కల్యాణ్ స్టైలిష్ లుక్‌లో ఛాయ్ గ్లాస్ పట్టుకొని కనిపిస్తున్న స్టిల్ ఇప్పుడు నెట్టింటిని షేక్ చేస్తోంది. సుజిత్ ఈ సారి పవన్ కల్యాణ్‌తో బ్లాక్ బస్టర్‌ను ప్లాన్ చేశాడని తాజా స్టిల్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అలనాటి హీరో, సీనియర్ యాక్టర్ వెంకట్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఇప్పటికే వెంకట్ బూట్‌కట్ ప్యాంట్, ఫుల్ షర్ట్‌లో చేతిలో పిస్తోల్ పట్టుకున్న లుక్ ఒకటి ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్న విషయం తెలిసిందే. ఓజీ గ్లింప్స్‌లో పవన్ కల్యాణ్ అదరగొట్టేశాడు.. విజువల్స్ ఔరా అనిపించేలా ఉన్నాయని చెప్పుకొచ్చాడు వెంకట్. ఓజీ గ్లింప్స్‌లో పవన్ కల్యాణ్ ఓవైపు వారియర్‌గా.. మరోవైపు స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. కొన్నాళ్ల నుంచి ఎలాంటి షూటింగ్ అప్‌డేట్స్ రాకపోవడంతో నిరాశలో ఉన్న పవన్ కల్యాణ్ అభిమానుల్లో తాజా వార్త ఫుల్ జోష్ నింపుతోంది. పొలిటికల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉన్న పవన్ కల్యాణ్ మరి ఓజీ షూటింగ్ ఎప్పుడు పూర్తి చేస్తాడనేది తెలియాల్సి ఉంది. ఈ మూవీకి రవి కే చంద్రన్ సినిమాటోగ్రాఫర్ కాగా.. ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైనర్. పవన్ కల్యాన్ మరోవైపు ఉస్తాద్ భగత్ సింగ్, హరిహరవీరమల్లు చిత్రాల్లో కూడా నటిస్తుండగా.. వాటికి సంబంధించిన అప్‌డేట్స్ రావాల్సి ఉంది.



# రీ రిలీజ్‌లోనూ ప్రేమమ్‌కు తగ్గని క్రేజ్

మలయాళం కల్ట్ క్లాసిక్ లవ్ స్టోరీ 'ప్రేమమ్'..ఫిబ్రవరి 1న కేరళ, తమిళనాడులో ఈ సినిమాను మరోసారి థియేటర్ల ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు.అయితే రీ రిలీజ్‌లో ఈ మూవీ అదిరిపోయే కలెక్షన్స్ రాబడుతోంది.రెండు చోట్ల ఈ మూవీ రికార్డు కలెక్షన్స్ రాబడుతోంది. ఐదు రోజుల్లోనే రెండు కోట్ల కుపైగా కలెక్షన్స్ సొంతం చేసుకున్నది. తమిళం మరియు మలయాళంలో రీ రిలీజ్ సినిమాల్లో హయ్యెస్ట్ కలెక్షన్స్ రాబట్టిన మూవీస్‌లో ఒకటిగా ప్రేమమ్ మూవీ నిలిచింది.ప్రస్తుతం రీ రిలీజ్ అవుతున్న సినిమాలు రెండు లేదా మూడు రోజులే థియేటర్లలో ఆడటం కష్టం. కానీ ప్రేమమ్ మాత్రం రిలీజై ఐదు రోజులు అయినా కూడా చెన్నైలోని చాలా థియేటర్లలో ఆడుతోండటంతో సర్‌ప్రైజ్‌తో పాటు సంతోషంగా ఉందని అనుపమ పరమేశ్వరన్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ప్రస్తుతం థియేటర్లలో పెద్ద సినిమాలు లేకపోవడం ప్రేమమ్ రీ రిలీజ్‌కు ప్లస్సయింది.అయితే ప్రేమమ్ థియేటర్లలో రీ రిలీజ్ కావడం ఇది మూడోసారి. 2016లో వాలెంటైన్స్ డే సందర్భంగా తమిళంలో ఈ మూవీని రీ రిలీజ్ చేశారు. అలాగే 2017లో మరోసారి ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఆరేళ్ల గ్యాప్ తర్వాత రీ రిలీజ్ రూపంలో మూడోసారి థియేటర్లలో ప్రేమమ్ విడుదలైంది. మూడుసార్లు రీరిలీజైన ప్రేమమ్ మూవీకి క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు.ప్రేమమ్ మూవీకి ఆల్ఫోన్సో పుత్రేన్ దర్శకత్వం వహించాడు. మలయాళంలో ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డులు క్రియేట్ చేసింది. కేవలం నాలుగు కోట్ల బడ్జెట్‌తో కొత్త నటీనటులతో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ ఏకంగా 75 కోట్ల కలెక్షన్స్ సాధించింది. ఈ మలయాళ మూవీ తమిళనాడులోని పలు థియేటర్లలో 200 రోజులకుపైగా ఆడింది.ప్రేమమ్ మూవీతోనే సాయిపల్లవి, అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్లుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు.ప్రేమమ్ మూవీని తెలుగులో అదే పేరుతో రీమేక్ చేశారు. ఈ రీమేక్‌లో నాగచైతన్య హీరోగా నటించారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL 00067, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com